10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు



# రోజురోజుకి పెరిగిపోతున్న కోతుల బెడద

## ఇళ్లలోకి చొరబడి వస్తువుల అపహరణ
## తరిమితే దాడులు
## భయందోళనలో ప్రజలు

**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

పుల్లల చెరువు మండల కేంద్రంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతోంది. కోతులు గుంపులుగుంపులుగా బయలుదేరి ఎస్సీ కాలనీల వాసులపై విరుచుకుపడుతున్నాయి.ఆరుబయటకి వెళ్ళేవారీ పై సోమవారం లింగంగుంట్ల సాలయ్య పై ఒక్కసారిగా 20 కోతులు దాడి చేయగా కాలికి 7 కుట్లు పడ్డాయి. ఇలా ఆడ,మగ తేడాలేకుండా పొలాలకు వెళ్ళే రైతులు, కూలీల పై కోతులు దాడులకు పాల్పడుతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు.అంతే కాక పుల్లల చెరువు మండల కేంద్రంలో ఇళ్లు, దుకాణాలలో తినుబండరాలు, వస్తువులను ఎత్తుకెళ్లడంతోపాటు పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి. అంతే కాకుండా ప్రజలపై దాడులకు దిగుతూ గాయపరుస్తున్నాయి. కోతుల భయంతో ప్రజలు ఆందోళన చెందు తున్నారు. కోతుల నియంత్రణలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. నియంత్రణ కోసం చర్యలు చేపట్టాలని పుల్లల చెరువు వాసులు డిమాండ్ చేస్తున్నారు. అడవిలో జీవించాల్సిన కోతులు ఊర్లమీద పడుతున్నాయి. అటవీ ప్రాంతాలు రోజురోజుకు తగ్గిపోవడం వాటికి అడవిలో ఆహారం లభించకపోవడంతో గ్రామాల్లోకి వస్తున్నాయి. గుంపులుగుంపులుగా గ్రామం,కాలనీలలో సంచరిస్తూ వీరంగం సృష్టిస్తున్నాయి. ఇళ్లలో తయారు చేసుకున్న భోజనలతోపాటు పప్పు దినుసులు పట్టుకెళుతున్నాయి. కిరణా షాపులు, పండ్ల దుకాణాలదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాపులోని వస్తువులకు రక్షణగా ఇనుప కంచను ఏర్పాటు చేసుకుంటున్నారు. కోతుల బెడతతో రేకుల ఇళ్లులు ధ్వంసం అవుతున్నాయి. అరుబయట ఎండబెట్టిన పప్పు దినుసులు ఇతర ఆహార పదార్థాలను వదలటంలేదు. ఇళ్లలో ఉన్న జామ, బొప్పాయి ఇతర పండ్లచెట్లు, కూరగాయాల చెట్లను సైతం వదలకుండ ధ్వంసం చేస్తున్నాయి. కోతుల బెడద రోజురోజుకు ఎక్కువ కావడంతో పట్టణ వాసులు భయందోళనలకు గురవుతున్నారు. ఇళ్లలో చొరబడి వీరంగం సృష్టీస్తున్న కోతులను తరిమే ప్రయత్నంలో అవి ప్రజలపై



దాడులకు దిగుతున్నాయి. కొన్ని సందర్భలలో కోతి కాటుకు గురై ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. మిద్దెల మీద గుంపులుగుంపులుగా ఒకచోట చేరి వచ్చి పోయే వారిపై దాడి చేస్తున్నాయి. కోతుల బెడద తీవ్రం కావడంతో కొంత మంది టపాసులు, పెద్ద శబ్ధాలు చేసి వాటిని తరిమి వేస్తున్నారు. పట్టణంలో కోతుల నియంత్రణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని పట్టణప్రజలు కోరుతున్నారు. కోతులను బందించి పట్టణం నుంచి అటవీ ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. కోతుల వల్ల చాలా ఇబ్బందులు ఎదురోవాల్సివస్తుందని వాటి నియంత్రణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి కోతుల బారి నుంచి రక్షణ కల్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి కోతుల బెడద నుంచి విముక్తి చేయాలని కోరుతున్నారు. కోతులతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇళ్లలోకి చొరబడి వస్తువులను చిందర వందరగా పడేసి వీరంగం సృష్టిస్తున్నాయి. పప్పు దినుసులు, ఆహార పదర్థాలు, కూరగాయలను ఎత్తుకెలుతున్నాయి. వీటిని తరిమేందుకు ప్రయత్నిస్తే అవి దాడులకు దిగుతున్నాయి. అధికారులు వెంటనే నియంత్రణ చర్యలు చేట్టాలి. కోతుల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలి. కోతుల బెడద రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతోంది. కోతులు దాడులకు పాల్పడుతున్నాయి. వెంటనే వాటిని అటవీప్రాంతంలో వదిలిపెట్టే చర్యలు చేపట్టాలి.

## వరద ప్రాంతాలలో మంత్రులతో కలిసి

# పర్యటించిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 9**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తో కలిసి సోమవారం విజయవాడ పరిధిలోని వరదముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా మైలవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ పరిధిలోని గొల్లపూడి వంతెన, జక్కంపూడి హౌసింగ్ కాలనీల్లో ముమ్మరంగా పర్యటించారు. మోకాలు లోతు నీళ్లలోనే ప్రతి ఇంటికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న నిత్యవసర వస్తువులు సరిగ్గా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తమ ప్రాంతంలో మొదటి అంతస్తులు మొత్తం పూర్తిగా నీటిలో మునిగిపోయాయని పలువురు మహిళలు చెబుతూ... వారం నుంచి తాము అనుభవించిన బాధలన్నీ నాగేశ్వరరావుతో పంచుకున్నారు. కొంతమంది తమకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇళ్ళు, దుకాణాల్లో వస్తువులన్నీ పనికి రాకుండా పోయాయని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఇళ్లల్లోకి స్వయంగా వెళ్లి పరిస్థితిని చూశారు. కొన్నిచోట్ల ప్రభుత్వం తరఫున జరుగుతున్న వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.అయితే ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టడంతో ప్రాణనష్టం తప్పిందని మహిళలు ఎమ్మెల్యేలతో చెప్పారు. ప్రభుత్వంతోపాటు దాతలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆహారం, మంచినీరు, నిత్యావసర వస్తువులు అందించారని బాధితులు చెప్పారు. సోమవారం మధ్యాహ్నానికి విద్యుత్ సరఫరా పూర్తిస్థాయిలో పునరుద్ధరించారని తెలిపారు. ఇంకా కొన్నిచోట్ల ఇళ్లల్లో జరుగుతున్న బురద క్లీనింగ్ పనులు జరుగుతుండగా నేతలు పరిశీలించారు.



**మంత్రులతో కలిసి పర్యటన...:** సాయంత్రం మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామితో కలిసి ఇంటూరి నాగేశ్వరరావు, వైయస్సార్ కాలనీలో పర్యటించారు. ప్రతి వీధికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. నష్టపరిహారాన్ని వీలైనంత త్వరగా అంచనా వేసి, బాధితులను ఆదుకుంటామని మంత్రులు భరోసా ఇచ్చారు.కందుకూరు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన విద్యుత్ శాఖ అధికారులు, ఇతర సిబ్బంది, ఇదే ప్రాంతంలో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో విధులు నిర్వహించడాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గమనించారు. పనుల పురోగతిని తెలుసుకోవడంతో పాటు వారందరినీ అభినందించారు. అదే ప్రాంతంలో విద్యుత్ సబ్ స్టేషన్ ను మంత్రులు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఆక్రమణ దారులపై చర్యలు శూన్యం...





## ఉమ్మడి వరం కొండారెడ్డి
## చెరువు దర్జాగా కబ్జా..?
## పుల్లలచెరువులోనూ అంతే..
## ఆపై పంటలు సాగు..
## చెరువుల వైపు కన్నెత్తి చూడని ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు..
## వీటికి రాజకీయ ఒత్తిళ్ళే కారణమా...?
## రోజురోజుకు చెరువులు కుంచించుకుపోతున్న పట్టించుకోని వైనం.

**(పెన్ పవర్, అర్సీ ఇంచార్జి, యర్రగొండపాలెం సెప్టెంబరు 9 )**

నియోజకవర్గంలో అక్రమణదారుల గుప్పెట్లో సాగునీటి చెరువులు రోజురోజుకి కుంచించుకుపోతున్నాయి. కానీ చెరువులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన నీటి పారుదల శాఖ, రెవెన్యూ అధికారులు,రాజకీయ నాయకులు కబ్జా దారులకు వత్తాసు పలుకుతూ ఉండడంతో చెరువులు కనుమరుగైపోయే దుస్థితి ఏర్పడిందని రైతులు, ప్రజలు వాపోతున్నారు. రాచకొండ రెవెన్యూ పరిధిలోని ఉమ్మడివరం గ్రామ ఇలాకాలో ఉన్న సర్వే నెంబర్ 292 లో 91.74 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కొండారెడ్డి చెరువు రోజురోజుకు ఆక్రమణదారుల్లో బందీగా మారగా సదరు ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారు .చెరువులు రోజురోజుకు ప్రభుత్వాలు మారేకొద్ది రాజకీయ నాయకుల సిఫారసుతో ,స్థానిక అధికారుల మద్దతుతో యదేచ్ఛగా చెరువులు ఆక్రమిస్తూ వివిధ పంటలను సాగు చేసుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా సాగులో ఉన్నారు. ఇదంతా మండల కేంద్రానికి సమీపంలోనే జరుగుతున్న ఒక్క రైతులు మినహా ఎవరూ కూడా ఇదేం పద్ధతని ప్రశ్నించకపోవడం విడ్డూరంగా ఉందని సన్న, చిన్నకారు రైతులు బడుగు బలహీన వర్గాల రైతులు ప్రశ్నిస్తున్నారు.వాస్తవానికి గ్రామాల్లోని చెరువులు కుంటలు ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత ఇరిగేషన్ శాఖ రెవెన్యూ అధికారులపై ఉంది. అయితే చుట్టపుచూపుగా విధులకు హాజరవుతుండ డంతో ఆక్రమణదారుల నుంచి వారు అవినీతికి పాల్పడుతూ ఉండడంతో ఇవేమీ ఆ శాఖకు పట్టడం లేదని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పుల్లలచెరువు మండల కేంద్రంలోని కాటివీరన్న, చెరువు రామానాయుడు చెరువు సైతం ఇలాగే ఆక్రమణలకు గురై అక్కడి రైతులు, స్థానికులు సంవత్సరాల తరబడి ఆందోళన వ్యక్తం చేస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవలే మండలానికి వచ్చిన జిల్లా కలెక్టర్ కు సైతం అనేకమైన ఫిర్యాదులు, భూ సమస్యలపై ,ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై వచ్చిన వినతులపై కనీసం గ్రామస్థాయిలో ఉన్న క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులకు ఎలాంటి కనువిప్పు కలగడం లేదు. ఈ విషయంపై పెన్ పవర్ దినపత్రికలో గత రెండు రోజుల క్రితం 'చెరువులను మింగేస్తున్నారు' అంటూ రైతుల ఆక్రందనపై ప్రత్యేకమైన కథనం వెలువడగా ఈ విషయంపై ప్రజలు ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఆశించినప్పటికీ సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు ,స్థానిక తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎలాంటి చర్యలకు ఆదేశాలు జారీ చేయకపోవడం ఏమిటని ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇలా చెరువులు ప్రభుత్వ భూములు ప్రభుత్వ స్థలాలు విలువైన ఆస్తులు అన్యాక్రాంతానికి గురవుతుంటే స్థానిక అధికారులంతా చోద్యం చూస్తున్నారా అంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలో చెరువులను ఆక్రమణలకు గురైన సమయంలో స్థానిక అధికారులు తూతూ మంత్రంగా సర్వేలు చేసి చెరువుల చుట్టూ కంచెలు వేసి కేవలం ఫోటోలు మాత్రమే దిగి కబ్జాదారులకు అనుకూలంగా వ్యవహరించారని విమర్శలున్నాయి .నూతన ప్రభుత్వం ఏర్పడిన ఎలాంటి చెరువుల ఆక్రమణలపై తగు చర్యలు లేకపోవడంతో చెరువులను పూర్తిగా ప్రజలు మరిచిపోయే అవకాశం ఉందని మేధావులు, విద్యావేత్తలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.




**ఇరిగేషన్ అధికారులు ఎక్కడ..?...:** ఎర్రగొండపాలెం మండల కేంద్రంలో నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ కార్యాలయం ఉంది. ఆ కార్యాలయం కేంద్రంగా డివిజన్ లోని ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లోని సాగునీటి చెరువులు, కుంటలను పరిరక్షించి సంరక్షించాల్సిన బాధ్యత ఆ శాఖ అధికారులపై ఉంది .అయితే సంవత్సరాలుగా ఇరిగేషన్ జేఈ ఎవరనే విషయం పుల్లలచెరువు మండలంలోని రైతులకు, ప్రజలకు అసలు తెలియదంటే ఈ విషయాన్ని తప్పక నమ్మాల్సి ఉంది. కనీసం నెలకు ఒకసారి అయినా క్షేత్రస్థాయిలో సంబంధిత జేఈ లేదా డిఈ అధికారులు కనీసం ముఖమైనా చూపించకపోవడంతో రైతులు వారెవరు అంటూ ప్రశ్నించడం విశేషం. దీంతో ఇక్కడ చెరువులు దర్జాగా కబ్జా అవుతున్న వారేమీ పట్టినట్లుగా ,అంటీ ముట్టినట్లుగా వ్యవహరిస్తూ కబ్జా అవుతున్న విషయాన్ని తెలుసుకునే వెంటనే అమ్యామ్యాలకు పాల్పడుతున్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఈ విషయాలపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించాలని, సదరు అధికారులు, ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## టీడీపీ కార్యాలయంలో గణేష్ నిమజ్జనోత్సవ వేడుకలు



**కనిగిరి ఆర్సీఇన్చార్జి, పెన్ పవర్, సెప్టెంబర్ 9**

వినాయక చవితి పండుగ సందర్భంగా పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గత 3రోజులు వినాయకనికి పూజలు నిర్వహించారు. 3రోజులు టీడీపీ పార్టీ శ్రేణులు పూజలు నిర్వహించారు. 3వ రోజు నిమర్జన పూజా కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొని పూజ చేశారు. ఈసందర్భంగా చిన్నారుల కోలాట ప్రదర్శన అందరినీ అలరించింది. మట్టి గణపతికి పూజ అనంతరం తెలుగు మహిళలు అమరావతి గ్రౌండ్స్ లో నిమర్జనం చేశారు.

## ఏరియా వైద్యశాలలో గర్భిణీ మహిళలకు అన్న ప్రసాదం





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

గిద్దలూరు శ్రీ వివేకానంద ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ 1983-88 పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో గిద్దలూరు ఏరియా వైద్యశాలలో దాదాపు 150 మందికి గర్భిణీ మహిళలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు , డాక్టర్ ఖాదర్ , పూర్వ విద్యార్థులు తులసి బాబు,కేపి కాశయ్య, దర్శి వెంకట సుబ్బారావు, మిత్ర బృందంతో కలసి గర్భిణీలకు అన్నదానం చేశారు. అంతరం ఆసుపత్రి ఆవరణ యందు పర్యా వరణ పరిరక్షణకై మొక్కలు నాటారు.ఈ సంద్భంగా గర్భిణీ మహిళలు పూర్వ విద్యార్థుల సంఘానికి అభినందనలు తెలిపారు.

## గణనాథుడికి ఘనంగా ప్రత్యేక పూజలు





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 9**

పట్టణంలోని కొట్లబజారులో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణనాథునికి ప్రత్యేక మండపం ఏర్పాటు చేశారు. సోమవారం వినాయకుని నిమజ్జనోత్సవం సందర్భంగా స్వామివారికి కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ ఖాజావలి, పట్టణ ఎస్ఐ త్యాగరాజు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రముఖులు కటకం సత్యనారాయణ, గోనుగుంట్ల పవన్ తదితరులు విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ రాచపూడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో సీఐ ఖాజావలిని, ఎస్సై త్యాగరాజును, దేవకి వెంకటేశ్వర్లును తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బచ్చు వెంగళరావు గుప్తా, తడికమల్ల వెంకటేశ్వర్లు, రాచర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 9**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చెప్పారు. ఇటీవల జిల్లా సంయుక్త కలెక్టర్ గా నియమితులైన ప్రకార్ జైన్ ను జిల్లా అధికారులందరికీ కలెక్టర్ పరిచయం చేశారు. వరద విపత్తు నిర్వహణలో జిల్లా సంయుక్త కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులంతా తమ విధులను సమర్ధంగా నిర్వహించారని ప్రశంసించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ఆన్ లైన్ లో వచ్చిన పి జి ఆర్ ఎస్ అర్జీలను పరిశీలించాలన్నారు. పి జి ఆర్ఎస్ పై మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. అధికారులు నిర్లిప్తంగా ఉండడం ద్వారానే కొన్ని అర్జీలు పునరావృతం అవుతున్నాయన్నారు. ఇప్పటికే 78 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. అర్జీలు పెండింగ్లో ఉండరాదని ఆదేశించారు. వరద విపత్తు ఎదుర్కోవడానికి జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులంతా కంటిమీద కునుకు లేకుండా పనిచేశారని జిల్లా కలెక్టర్ వెంకట మురళి



చెప్పారు. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయడం ద్వారా లంక గ్రామాలలో ఒక మరణం నమోదు కాలేదని తెలిపారు. శతాబ్ద కాలం తర్వాత 11.50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించినప్పటికీ అందరూ సమన్వయంతో పనిచేశారన్నారు. ప్రజల ప్రాణ, జీవాల నష్టం లేకుండా చర్యలు తీసుకోగలిగామన్నారు. విద్యుత్, తాగునీరు, రహదారుల పునరుద్ధరణకు అధికారులు విశేషంగా కృషి చేశారన్నారు. విస్తృతంగా



వరద నీరు ప్రవహిస్తున్న సమయంలో గుండెపోటు వచ్చిన వ్యక్తిని, పక్షవాతం వచ్చిన వ్యక్తిని, గర్భిణీ మహిళను, పాము కాటు వేసిన వ్యక్తిని ప్రాణాలతో కాపాడామని తెలిపారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు తీసుకోవడంపై ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలి

### ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం గ్రామాల అభివృద్ధి' రైతు' ప్రజా సంక్షేమమే లక్ష్యం

### అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలను సహించం ' చర్యలు ఉంటాయి

### రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలి 'తగిన సూచనలు సలహాలు ఇవ్వాలి

### ప్రతి అధికారి నియోజకవర్గ అభిరుద్దికి కృషి చేయాల్సిందే

### మండల అధికారులతో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబరు 9**

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి రైతు 'ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోంది ని ప్రతి నియోజకవర్గ స్థాయి అధికారులు నియోజక అభివృద్ధి పాటుపడాల్సిందేనని 'ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసి చూపించాలని 'గ్రామాల్లో అభివృద్ధిఏ నియోజకవర్గ అభివృద్ధి యని ప్రతి అధికారి ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా నియోజకవర్గ అభివృద్ధి కి పాటుపడాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల ఆశోక్ రెడ్డి ఆదేశించారు గిద్దలూరు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని, జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో నాణ్యత పాటించకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మండల అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ఎంపీడీఓ అధికారులతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే వాటిని పరిష్కారం చేయాలన్నారు. అభివృద్ధి విషయంలో నాణ్యతా లోపం లేకుండా చూడాలని, ప్రభుత్వ ఆదేశాలను అధికారులు తప్పనిసరిగా పాటించాల న్నారు. గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని, త్రాగునీటి సమస్యలు, రహదారుల సమస్యలు ఉంటే



వాటిని పరిష్కారం చేయాలని, గ్రామాల్లోని రైతులకు అధికారులు అందు బాటులో ఉండాలని వర్షాకాల సమయంలో వారికీ తగిన సూచనలు ఇవ్వా లన్నారు.. గ్రామాల్లో అసంపూర్తిగా ప్రభుత్వ భవనాలను పూర్తి చేసి ప్రారం భిస్తామన్నారు.. ఎన్డీయే ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమం గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజా సంక్షేమం కోసమేనని, ప్రతీ అధికారి గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుమండలాలకు చెందిన ఎంపీడీఓ అధికారులు పాల్గొన్నారు.

## పొదిలి మునిసిపల్ కమిషనర్‌ను కలసిన మిత్రుల బృందం



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 9**

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన పి శ్రీనివాసులును సోమవారం నాడు చిన్ననాటి మిత్రుల బృం దం మర్యాదపూర్వకంగా కలిసింది ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసు లును శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు కమిషనర్ ను కలసిన వారిలో చిన్ననాటి స్నేహితు లు షేక్ రసూల్, షేక్ యాసిన్, బండి అశోక్, రోటి ఎస్థాన్, డాక్టర్ నారాయణ తదితరులు ఉన్నారు.

## పొదిలిలో ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 9**

భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం పొదిలిలో ముమ్మరంగా సాగుతోంది ఆ పార్టీకి చెందిన నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నిమగ్నమయ్యారు ముఖ్యంగా బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఈ కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహిస్తున్నారు అదేవిధంగా బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా జరుపుతున్నారు భారతీయ జనతా పార్టీ ఆశయాలను గౌరవించే వ్యక్తులను వారి ఇష్టపూర్వకంగా సభ్యులుగా చేర్చుకుంటున్నామని విజయలక్ష్మి తెలిపారు.

# సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 9**

గుంటలతో అధ్వానంగా తయారైన రోడ్డుకు సొంత నిధులతో

### అభినందించిన ప్రజలు

మరమ్మత్తులు చేయించి కొందరు దేశం నాయకులు అందరికీ ఆదర్శంగా నిలిచారు పట్టణంలోని ఏడవ వార్డులో గల నిర్మలా కాన్వెంట్ రోడ్డు గుంటలతో నిండి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది కొద్దిపాటి వర్షం కురిసిన, ఆ రోడ్డు గుండా నడవాలంటే సాహసంగా మారింది ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న అక్కడి తెలుగుదేశం నాయకులు ముల్లా బాజీ, ముళ్ళ మునీర్, షేక్ ఖాసిం షహీద్, డి రాజేష్, షేక్ షరీఫ్ తదితరులు తమ సొంత నిధులు వెచ్చించి, రోడ్డులోని గుంటలను పూడ్చి వేయించి, ఆ ప్రాంతంలో రాకపోకలు సజావుగా సాగేలా కృషి చేశారు దీంతో ఆ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తొలిగాయి తన సొంత నిధులు వెచ్చించి రోడ్డు మరమ్మతులు చేయించిన దేశం నాయకులకు ఆ ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు

# పొదిలి మున్సిపల్ కమిషనర్‌ను కలసిన దేశం నాయకులు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 9**

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన పి శ్రీనివాసులును సోమవారం నాడు తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులును సాలువలు, పూలదండలతో సత్కరించి, తమ శు



భాకాంక్షలు తెలియజేశారు కమిషనర్ శ్రీనివాసులును కలిసిన వారిలో మాజీ జెడ్పిటిసి, తెలుగుదేశం నాయకులు కాటూరి వెంకటనారాయణ బాబు, సామంతపూడి నాగేశ్వరరావు, ముని శ్రీనివాసులు, షేక్ రసూల్, ఎస్ యాసిన్, వై వెంకటేశ్వర రెడ్డి, తానికొండ వెంకట్రావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు సంఘం విభాగపు కార్యదర్శి ఆవులూరి ఎల్లమంద తదితరులు ఉన్నారు.

# ఏర్పేడు పశు వైద్యాధికారిణికి ఘన సన్మానం

**పెన్ పవర్ - ఏర్పేడు, సెప్టెంబర్ 09.**

మండల కేంద్రమైన ఏర్పేడులో మండల పశువైద్యాధికారిణి డాక్టర్ శిల్పా రెడ్డి కి సన్మానం జరిగింది. నిత్యం ప్రజాసేవ చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటున్న డాక్టర్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ఫలాలను పేద ప్రజలకు ఎప్పటికప్పుడు అందజేస్తు ప్రజలందరికీ అందుబాటులో ఉంటరని. భారతీయ జనతా పార్టీ ఓ బి సి తిరుపతి పార్లమెంటు వైస్ ప్రెసిడెంట్ మెండు బాల గురవయ్య యాదవ్ కొనియాడారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నిమ్మకాయల వేణుగోపాల్, మునస్వామి, ఏర్పేడు వాసులు పలువురు శిల్పారెడ్డిని సన్మానించారు.



## ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

### వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పిడతల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిడతల రమేష్ రెడ్డి ప్రజాస్వామ్య పరిరక్షణలో భారత రాజ్యాంగం ప్రాముఖ్యత అనే అంశం పై నిర్వహించిన వ్యాసరచన పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ఉన్నత చదువుల పోటీ ప్రపంచంలో విద్యార్థులకు దేశభక్తి, సమాజం పట్ల బాధ్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ వంటి అంశాలను విద్యార్థులకు తెలియచేసే కార్యక్రమాలు చేపట్టటం చాలా అభినందనీయమన్నారు.

# కందుకూరు అభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధి కమిటీ తొలి సమావేశం

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సీపీఐ కాంగ్రెస్ హమ్ ఆద్మీ దళిత ప్రజాసంఘాల నేతలు

:అభివృద్ధి నినాదంతో పాటు వలసల నివారణ అభివృద్ధి కమిటి లక్ష్యం కావాలి

:మాజీ ఎమ్మెల్యే శివరాం

:చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం ఆవేదన కలిగించక మానదు

:సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. మాల కొండయ్య

:రాజకీయాలకతీతంగా ముందుకు సాగటమే మా బాధ్యత :మహేశ్వరరావు

:రైతుల సమస్యల పరిష్కారం అభివృద్ధి కమిటీ అజెండా :కాకుమాని మాధవరావు

:ప్రజల సమస్యల పరిష్కారం అభివృద్ధి కోసం ఎప్పుడు సంపూర్ణ మద్దతు

:పి కోటేశ్వరరావు, బి వెంకటేశ్వర్లు
















**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 9:**

కందుకూరు ప్రాంత అభివృద్ధి కోసం కందుకూర అభివృద్ధి కమిటీ తొలి సమావేశం పట్టణ పరిధిలోని రామస్వామి విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగింది ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం అధ్యక్షత వహించగా సిపిఐ కాంగ్రెస్ హమ్ ఆద్మీ ప్రజా దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరామ్ మాట్లాడుతూ కందుకూరు అభివృద్ధి కోసమే ఈ సమావేశం కమిటీ ఏర్పాటు జరుగుతుందని దీనిలో రాజకీయాలకు ఎలాంటి తావు లేదని పేర్కొన్నారు. కనుక ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అధికార పక్ష నాయకులకు అండగా ఉంటామని ఏ పార్టీ అధికారంలో ఉన్న సమితి ప్రజల కోసం ముందుకు సాగుతుందని అన్నారు. నగరంలో పర్యటించానని ఆ సందర్భంగా మన ప్రాంతానికి చెందిన వారి ఎక్కువమంది వలసలు వెళ్లారని అలాంటి వలసల నివారణ కోసం ముందుకు సాగుతామని అన్నారు. కందుకూరు ప్రాంతంలో ప్రజలకు జీవనాడి అయినా రాళ్లపాడు ప్రాజెక్టు అభివృద్ధి కోసం ముందుకు సాగుతామని సోమశిల ఉత్తర కాలవ మాజీ మంత్రి మహీధర్ రెడ్డి తమతో వచ్చిందని పేర్కొన్నారు. గతంలో ఐవీ కృష్ణారావు ఉన్నత అధికారిగా ఉన్న సమయంలో నిధులు కేటాయించారని అయితే ఉప్పుటేరులో కలవటమే సమస్యగా మారిందని ఉప్పుటేరు ప్రాంత ప్రజలు ఆ నీరు మాది అని అంటున్నారని నేరుగా రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు వచ్చేలా చర్యలు తీసుకునేందుకు టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులను కలవాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా కుడి కాలవ అభివృద్ధి పనులు సైతం ముమ్మరంగా జరిగేందుకు ముందుకు సాగుతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సమయంఆయిల్ రిఫైనింగ్ కేంద్రం ఏర్పాటుకు వచ్చిన సందర్భంలో తాను వేరే ప్రాంతంలో ఉన్న కందుకూరు కొండేపి ఉదయగిరి కనిగిరి ఎమ్మెల్యేలను ఫోన్ ద్వారా సంప్రదించడానికి ఆ కేంద్రం మనకు వస్తే మనకు ప్రయోజనం ఉంటుందని పేర్కొనగా వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వినతి పత్రం అందజేశారు అని ఆ కేంద్రం కోర్టులకు 560 కిలోమీటర్ల ప్రాంతంలో ఉండాలని గతంలో కనిగిరి ప్రాంతంలో పారిశ్రామిక కేంద్రం ఏర్పాటు వచ్చింది అని ఆ ప్రాంతంలో ఏర్పాటు అయితే ఎలుగుబడిన ప్రాంతాలు మొత్తం అభివృద్ధి అవుతాయని అన్నారు. ముందు కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలిపేలా ముందు సాగుతామని ఆనాడు ఉద్యమం జరిగే సమయంలో ప్రతి ఒక్కరు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలపాలని ఉద్యమించిన విధంగానే కందుకూరు ప్రాంతా అభివృద్ధి కోసం ముందుకు రావాలని ప్రతి ఒక్కరు కందుకూరు ప్రాంత అభివృద్ధి వలసల నివారణ కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య మాట్లాడుతూ పెద్దపెద్ద సమస్యలే కాదు చిన్న చిన్న సమస్యలు పరిష్కారంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు ఖాళీ స్థలాల్లో చెట్లు పుట్టలు పెరిగి పాములు విష పురుగులు నివాసాలకి వస్తున్న ప్రజలు విన్నవిస్తున్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. చిన్న సమస్య పరిష్కారమే కావటం లేదని అన్నారు ఇలాంటి తరుణంలో ప్రజల పక్షాన అభివృద్ధి కమిటీ ముందుకు సాగాలని అన్నారు. కందుకూరు ప్రాంతానికి నియోజకవర్గ నెల్లూరు జిల్లాలో కలుపుతూ ప్రస్తుతం తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లాలకు ఒక్కో జిల్లాలకు 350 కోట్ల రూపాయలు నిధులు ఇచ్చిందని నెల్లూరు జిల్లాలో ఉన్న మన నియోజకవర్గానికి ఆ నిధుల్లో ఒక్క రూపాయి రాదని ముందు కందుకూరు నియోజకవర్గాన్ని ఒంగోలు జిల్లాలో కలిపేలా కమిటీ ప్రజల మద్దతుతో ముందుకు సాగాలని అన్నారు. మరోవైపు కేంద్రం 48 లక్షల పైసలుకు బడ్జెట్లో వ్యవసాయానికి మూడు శాతం కేటాయించడం బాధాకరమని అన్నారు. పారిశ్రామికవేత్తలకు 10 లక్షల కోట్లు బకాయిలు చెల్లింపు అందివాలని చూడటం ఆవేదం కలిగించే మానదని యువతకు ఉపాధి కల్పించాలని రాళ్లపాడు ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని ప్రాజెక్టులు చేపల పెంపకం నిలుపుదల చేయాలని ఈ పెంపకం వలన ప్రాజెక్టులో నీరు కలుషితం అవుతున్నాయని తాగునీటి పథకాలకు వెళ్తున్న ఆ నీరు ప్రజల ఆరోగ్యానికి ముప్పు అందించేలా ఉన్నాయని ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులను కలుపుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆమ్ ఆద్మీ నాయకులు ప్రముఖ చార్టెడ్ అకౌంట్ మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ ఖజానాలో నగదు నిల్వ లేవని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరదల సమయంలో చాలా ఇబ్బందులు పడింది ప్రజల సమస్యలు పరిష్కరించారని తనకు ఇవన్నీ తెలుసని ఈ ప్రాంత వాడినైనా తనకు ఈ ప్రాంతంలో ఏ గ్రామానికి వెళ్లిన రైతులు కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారని ఈమధ్య తనకు ఎదురైన అనుభవం గురించి వివరించారు మహిళలు కూలీలు ఉండవల్లి ప్రాంతంలో పొలం పనులకు వెళ్లేవారని రహదారిపై నిలబడి వాహనాల కోసం ఎదురుచూస్తున్న సందర్భంగా ఈ ప్రాంతంలో కరువు ఎంత దారుణంగా ఉందో బోధపడుతుందని అలాంటి పరిస్థితులు లేకుండా ప్రభుత్వం ఆదుకునే విధంగా స్థానిక అధికార పక్ష నాయకులను కలుపుకొని వలసల నివారణ అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు కందుకూరులోని

## ఘనంగా గణనాథుని ఊరేగింపు



**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 9**


పుల్లల చెరువు మండలం ఐటీ వరం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా టీడిపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహం ఏర్పాటుచేసి15 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఘనంగా ఊరేగింపును ఐటివరం మెయిన్ బజారులో నిర్వహించారు. అనంతరం 23కేజీల లడ్డు వేలం పాటలో 55 వేల రూపాయలకు గద్దె మూడోవ నరసయ్య పాడాడు. సోమవారం సాయంత్రం ఐటివరం ప్రధాన మెయిన్ బజార్లో కమ్మ పాలెం తదితర ప్రాంతాల్లో ఈ ఊరేగింపు సాగింది. వినాయకుని ఊరేగింపు అంగరంగ వైభవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎంపీటీసీ పోట్ల గోవింద్, టీడీపీ మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అన్నదానం కార్యక్రమం భారీ ఎత్తు నిర్వహించారు. సాగర్ కాలువలో వినాయకుని విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు బయలుదేరి వెళ్తున్న సందర్భంగా గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## విజయవాడ వరద బాధితుల సహాయార్థం అమ్మ ఫౌండేషన్ 85,000 విరాళం

**గిద్దలూరులో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి చెక్కును అందజేసిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్‌ను అభినందించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు 85 వేల రూపాయల విరాళాన్ని సోమవారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి చెక్కు రూపంలో అందజేశారు. విజయవాడలో సంభవించిన భారీ వర్షాలు వరదల కారణంగా అనేక కాలనీలు గ్రామాలు ముంపునకు గురై వేలాదిమంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికీ అనేక కాలనీవాసులు వరద నీటిలోనే కొట్టుమిట్టాడుతున్నారు. వరద బాధితుల కష్టాలను కన్నీళ్లను గమనించిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తమవంతుగా వరద బాధితులను ఆదుకునే లక్ష్యంతో తమ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో 85 వేల రూపాయలను సేకరించారు. సదరు మొత్తాన్ని చెక్కు రూపంలో సోమవారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి అందజేసి సదరు చెక్కును వరద బాదితుల సౌకర్యార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయాలని కోరారు. ఆ మేరకు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అమ్మ ఫౌండేషన్



వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేశ్వర్లు యాదవ్, అమ్మ ఫౌండేషన్ సభ్యులను, దాతలను అభినందించారు. ఆ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ కోశాధికారి సుధాకర్ యాదవ్, కార్యవర్గ సభ్యులు భూపాల్, ఓబుల్ రెడ్డి ,అంకయ్య , పుల్లయ్య, శేఖర్ ,తిరుపతయ్య అరవింద్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం గూటికి చాకిచర్ల సర్పంచ్



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 9**

వైసీపీ మద్దతుతో గెలిచిన, ఉలవపాడు మండలం చాకిచెర్ల పంచాయతీ సర్పంచ్ వీరమల్లు విజయమ్మ సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరగా, ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. సర్పంచ్ తో పాటు 10 వ వార్డు సభ్యుడు ప్రళయకావేరి అంకయ్య, వైసీపీ నేత తోట వెంకటనారాయణ తదితరులు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు పై నమ్మకం, ఆయన కల్పిస్తున్న భరోసాతో టిడిపిలో చేరుతున్నామని సర్పంచ్ తెలిపారు. వైసీపీ పాలనలో పంచాయతీలో చిన్న అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేకపోయామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలతో పంచాయతీల్లో మళ్లీ వెలుగులు నిండుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా పార్టీలో చేరినవారు, ఎమ్మెల్యే నాగేశ్వరరావు ని శాలువాతో సత్కరించారు. గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సర్పంచ్ కు హామీ ఇచ్చారు. పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో చాకిచెర్ల గ్రామ టిడిపి అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రకాశం గణనాథునికి ఘనంగా నిమజ్జనోత్సవం

## కరస్పాండెంట్ కంచర్ల రామయ్య

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 9**

వినాయక చవితిని పురస్కరించుకొని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో గత శనివారం ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన ఉత్సవ కార్యక్రమం సోమవారం సాయంత్రం ఆర్భాటంగా జరిగింది. యాజమాన్యం కుటుంబ సభ్యులతో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు కోలాహలంగా నిమజ్జన కార్యక్రమానికి వీడ్కోలు పలికారు. కాలేజీ ప్రధాన భవనం వద్ద కరస్పాండెంట్ కంచర్ల రామయ్య క్యాబిన్ వద్ద ట్రాక్టర్ లో అలంకరించిన వినాయక విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత రామయ్య కొబ్బరికాయ కొట్టగా, కుటుంబ సభ్యులు డాక్టర్ విజయ్ శ్రీనివాస్, ఇంద్రా దేవి, సరిత, ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ లు వినాయకునికి నివేదన సమర్పించారు. ఈ సందర్భంగా కాలేజీలో 1000 వాలాలు, 100 షాట్ ల టపాసులతో విద్యార్థులు కోలాహలాలు చేశారు. ఈ సందర్భంగా చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా లెక్చరర్లు, విద్యార్థులు గులాంలు చల్లుకున్నారు. ఫస్ట్ ఇయర్ ఓవరాల్ ఇన్చార్జి. జి. ప్రసాద్ ట్రాక్టర్ ను డ్రైవ్ చేయడం విశేషం.

**ఎమ్మెల్సీ శ్రీకారం:** శనివారం రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన గణనాథునికి ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్ దంపతులు తొలి పూజ చేశారు. అనంతరం ప్రతిరోజు ఉదయం- సాయంత్రం పూజారి కోదండ రామాచార్యులు అష్టోత్తర పూజలు సోమవారం ఉదయం వరకు నిర్వహించారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. అటానమస్ సాధించిన ప్రకాశం లో విద్యార్థులు అన్ని విభాగాలలో అగ్రభాగాన నిలిచేలా ఆశీస్సులు అందించాలని గణనాథునికి పూజలు చేశామని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ విజయ శ్రీనివాస్ వెల్లడించారు అధ్యాపకులు బాల బ్రహ్మ చారి, డాక్టర్ శైలేష్ పాల్గొన్నారు.








## వినాయకునికి విశేష పూజలు చేసిన మంజు భార్గవి





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 9**

పట్టణంలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో వైసీపీ కనిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ సతీమణి సర్పంచ్ దద్దాల మంజు భార్గవి సోమవారం వినాయకునికి విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా ఉత్సవ కమిటీ సభ్యులు మంజు భార్గవిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పులి శాంతి, కౌన్సిల్లర్ దీపిక, ఈర్ల శీను, కంటూ కేశవ, మోటు, షబ్బీర్, ఖాజా, పుట్ట మణి , ఎల్ల శ్రీకాంత్, పుట్ట నాగబాబు, నర్సింగ్, లక్ష్మయ్య, నర్సింగు, నరసింహ, చిన్ని గారి కొండలు, కంటు శీను, కృష్ణ, యోగయ్య తదితరులు పాల్గొన్నారు..

## వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యేకు 85 వేల రూపాయల చెక్కును అందించిన బోనేని



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, కొమరోలు మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు 85 వేల రూపాయల చెక్కు ను నియోజకవర్గ శాసనసభ్యులు అశోక్ రెడ్డి కి సోమవారం ఉదయం అందజేశారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం దాతల సహకారంతో సేకరించిన నగదును చెక్కు రూపంలో అందచేయటం జరిగిందని సదరు చెక్కును సీఎం సహాయనిధికి అందజేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి బోనేని వెంకటేశ్వర్లును,' దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బూనబోయిన చంద్రశేఖర్, పందనబోయిన భూపాల్, ఓబుల్ రెడ్డి, అంకయ్య, పుల్లయ్య, శేఖర్, తిరుపతయ్య, అరవింద్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం..





**పెద్ద దోర్నాల, పెన్ పవర్, సెప్టెంబర్ 9**

మండల కేంద్రం పెద్ద దోర్నాలలోమీకు తెలుసా..? అనే కార్యక్రమంలో భాగంగాఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం దోర్నాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు హాండ్స్ ఆఫ్ కంపాసియన్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కటికల విజయ కుమారి ఆధ్వర్యంలోఎయిడ్స్ నియంత్రణ అవగాహన సదస్సును సోమవారం నాడునిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కందుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ నివారణ గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. సావిత్రి విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ నియంత్రణ పై పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె . విజయబాబు ఎస్.కె. అక్రమ్ ఎన్ . జయసింహ జి . రమేష్ మరియు అతిధి ఆధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగరంగవైభవంగా గణనాధులు నిమజ్జనం

### డీజేల హోరు నృత్యాలు 'రంగులు చల్లుకోవటాలు

### తీన్ మార్ డ్రమ్స్ వాయిద్యాలు

### టపాసుల మోతలు 'కుర్రకారు కేరింతలు





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

గిద్దలూరు పట్టణంలో వాడవాడలా ఏర్పాటు చేసిన గణపతుల నిమజ్జన కార్యక్రమం అంగరంగవైభవంగా సాగింది తీన్మార్ వాయిద్య బృందాలు డీజ డ్యాన్సలు రంగులు చల్లుకుంటూ కుర్రకారు కేరింతలు ఆనందోత్సాహాలతో సాగింది కులమతాల కతీతంగా గణేశుని శోభాయాత్ర సాగింది పట్టణం లో రేడియో భావి సెంటర్లో ఏర్పాటు చేసిన నవవస్త్ర గణపతి శోభాయాత్రలో ముందుగా ఉట్టి కొట్టే కార్యక్రమంనిర్వహిచి విజేతకు బహుమానం అందజేశారు కాకుండా మహిళలకు క్విజ్ పోటీల నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు స్వామి వారి లడ్డు వేలం తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు 'పాండురంగ రెడ్డి నగర్ గణపయ్య లడ్డు వేలంజరిగింది శర్మ వీధిలోని గణపతి ఆలయంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు మద్యాహ్నం అన్నప్రసాధ వితరణ నిర్వహించారు పట్టణం లో వాడ వాడ ల్లో మండపంలో ఏర్పాటు చేసిన గణపయ్య లను ఒకరుమించి ఒకరు శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు మూడు రోజులపాటు భక్తుల పూజలందుకున్న గణనాధులు నిమజ్జనం కార్యక్రమం కనివిననిరీతిలో జరిగాయి.

## బాలల గణపతి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పందిటి హరీష్



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 09**

పట్టణంలోని సత్రం బజార్ బాల గణపతి యూత్ వినాయక మండపం నందు సోమవారం మూడవరోజు సందర్భంగా బజార్ బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా అర్చకులు నొస్సం సుఖేష్ స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించి టిడిపి నాయకుడు , ఫోర్ మెన్ కమిటీ మెంబర్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు పందిటి హరీష్ కు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పందిటి హరీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి మూడవరోజు బాలల గణపతి విగ్రహం దగ్గర 3000 మందికి పైగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని అభినందనీయమని వారు అన్నారు. అంతేకాకుండా నిమజ్జన సమయంలో ఇటువంటి అవాంఛనీయకటనలు జరగకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోమని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి లక్ష్మీనారాయణ, దొరబాబు, చలపతి, బొగ్గవరపు బ్రదర్స్, నొస్సం సుఖేష్ ఆచార్యులు యన్ నాగేంద్ర చారి బొగ్గవరపు వినోద్ యన్ సుధీర్ ,కోటపాటి రవికుమార్ రెడ్డి ,రాచూరి సురేష్ పృద్వి సాయి సుమంతు సంతోష్ వెంకటేశు బొగ్గరూప సాయి, బ్రహ్మం, నందు, సృజన, సృజై గను మనోజ్ ,కార్తీకు ,నారాయణ, సాయి, భార్గవ్, హనీష్ , శశివంత్, అమరేంద్ర, వినయ్, వెంకటేశ్వర్లు ,అఖిలు ,నాని తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు రూ. 6 వేలు విరాళం



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని బెస్తవారిపేట మండలం, పందిళ్లపల్లె గ్రామానికి చెందిన కర్నాటి వెంకట నారాయణ రెడ్డి గిద్దలూరు పట్టణంలో ప్రారంభించనున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు తన వంతు సహకారంగా ఆరు వేల రూపాయలను అందచేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆవుల శ్రీనివాస రెడ్డి, లక్ష్మి రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి టిడిపి నేత పందెటి హరీష్ విరాళం

### ఎమ్మెల్యే డాక్టర్. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలు మేరకు

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రూ. 1,00,000/-చెక్ అందజేసిన టిడిపి నాయకులు పందిటి హరీష్






**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 09**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి ఆదేశాల మేరకు వరద బాధితుల సహాయకర్థం పందిటి హరీష్ రూ. 1.00.000/- చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధికి లక్ష రూపాయలు విరాళం తనవంతుగా ప్రజల కష్టాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందిస్తున్న సేవలలో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి సహాయనిధికి లక్ష రూపాయల చెక్కును అందజేశామని పందిటి హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమిశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, ఎం దొరబాబు, చలపతి పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి 2 లక్షల మేర ఆస్తి నష్టం



**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 9**

గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన కొనకనమిట్ల మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఈ ఘటన కాట్రగుంట పంచాయితీ పరిధిలోని ఓబుళరెడ్డి పల్లి గ్రామంలోని దుగ్గిరెడ్డి కొండారెడ్డి ఇంట్లో ప్రమాదవశాత్తూ గ్యాస్ సిలిండర్ పేలింది.ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని,ఇంట్లో ఉన్న సామగ్రి కాలిపోయాయని బాధితుడు తెలియచేశారు.ఈ ప్రమాదంలో సుమారు 2 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు తెలియచేశారు.దయచేసి తమను ప్రభుత్వం ఆదుకోవాలని భాదితులు కోరుతున్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి... బి.ఎన్.ఆర్

### అన్నదానానికి 100116 విరాళం





**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 09**

పామూరు పట్టణంలో ని కందుకూరు రోడ్డు భగత్ సింగ్ స్ట్రీట్ నందు సి ఎస్ పురం సింగిల్ విండో మాజీ చైర్మన్, టిడిపి నాయకులు బోయల్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదిన సందర్భంగా భారీ అన్నదానం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని , వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వారు కోరారు. ముందుగా గణేష్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి బోయల్ల నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పామూరు మండల సిఐ భీమా నాయక్ పాల్గొని గణనాథుని పూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను పొందారు. అనంతరం భక్తులకు అన్నదనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహ కమిటీ మెంబర్లు నీరుకట్టు రసూల్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి బోయల్ల నారాయణరెడ్డి ప్రతి సంవత్సరం విఘ్నేశ్వరుని బొమ్మను, అన్నదానానికి 1,01116(లక్ష వెయ్యి నూట పదహారు) రూపాయలు అందజేస్తారని ఈ సందర్భంగా వినాయక ఉత్సవాలలోని మూడవరోజు అన్నదానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకారనందించిన బోయల్ల నారాయణరెడ్డి కుటుంబ సభ్యులకు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డి వి మనోహర్, కావిటి సుబ్బయ్య, వరికూటి చిరంజీవి, వరికూటి హనుమంతరావు, తోట రవికుమార్, కొండా నరసింహులు, ఇర్రి కోటిరెడ్డి, జె సి బి కోటిరెడ్డి,మొబీనా మౌలాలి, ఉప్పలపాటి హరిబాబు, నల్లబోతుల చెన్నయ్య, ఓగురి ఏడుకొండలు,మెంటా నరసింహారావు, గుత్తి మహేష్ ,గుత్తి వెంకటరాజా, బైరెడ్డి వెంగల్ రెడ్డి, బాల్ రెడ్డి, కమిటీ సభ్యులు పి.రామ్మూర్తి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకాలపై పెయింట్ పూసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి


### సర్పంచ్ మరియు వైసీపీ నాయకుల డిమాండ్



**పలమనేరు సెప్టెంబరు 09, (పెన్ పవర్):**

నియోజకవర్గములోని గంగవరం మండల కేంద్రం పరిధి నందున్న మారేడుపల్లె సచివాలయం ముందున్న శిలాఫలకాలపై అక్రమంగా పెయింట్ పూసిన వ్యక్తిపై కఠినచర్యలు తీసుకోవాలని సోమవారం పంచాయతీ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ తో బాటు వైసీపీనాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు పంచాయతీ సర్పంచ్ చంద్రమ్మ మరియు ఉపసర్పంచ్ మంజునాథ్ రెడ్డితో బాటు వార్డుసభ్యులు కలిసి ఈ విషయంపై వినతిపత్రాన్ని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సూపరెండంట్ కు అందించారు. అనంతరం ఉపసర్పంచ్ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏది ఉన్నా శిలాఫలకంపై ఉన్న పేర్లను ఎటువంటి పరిస్థితులలో తొలగించే అరత ఎవరికీ లేదన్నారు. కానీ పంచాయతీకి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు నిబంధనలు అతిక్రమించి శిలాఫలకంపై పెయింట్ వేయడం సరికాదని, వెంటనే మండల అధికారులు చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో జిల్లా అధికారులకు పిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇందులో పలువురు వైసీపీ నాయకులు కూడా పాల్గొన్నారు.

## బాలల గణపతి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న యాదాల



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 09**

పట్టణంలోని బాలల గణపతి సత్రం బజార్ నందు సోమవారం మహా అన్నదాన కార్యక్రమంలో యాదాల వెంకట సాయి కిరణ్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా అర్చకులు నొస్సం సుఖేష్ స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి యాదాల సాయికిరణ్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా యాదల వెంకట సాయి కిరణ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా బాలల గణపతి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నొస్సం నాగేంద్ర చారి, బొగ్గవరపు సాయికుమార్, బొగ్గవరపు వినోద్, నొస్సం సుఖేష్, దిండు మనోజ్, నందు, సాయికుమార్, గని తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాలతో ముగిసిన గణేష్ నిమజ్జనోత్సవ వేడుకలు

### రంగులతో, యువతి యువకుల కేరింతలతో, విగ్రహాలు అలంకరించిన వాహనాలతో నిండిన ప్రధాన వీధులు

### వరసిద్ధి వినాయక స్వామి లడ్డును 26 వేల రూపాయలకు దక్కించుకున్న బద్రీ నాగార్జున







**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

కొమరోలు మండలంలో సోమవారం నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్సవం వేడుకలు ఆనంద ఉత్సవాలతో ఘనంగా ముగిశాయి. మూడు రోజులపాటు మండపాలలో పూజలు అందుకున్న గణనాథులు సోమవారం ప్రత్యేక వాహనాలలో నిమజ్జనానికి తరలి వెళ్లారు. కొమరోలు లోని పలు వీధులలో ఏర్పాటు చేసిన మండపాలలో మూడు రోజులపాటు పూజలు అందుకున్న గణనాథులను భక్తులు సోమవారం సాయంత్రం ట్రాక్టర్ల పై అలంకరించి ప్రధాన వీధులలో మేళతాళాలతో బాణసంచా కాల్పులతో ఊరేగించారు .ఆ సందర్భంగా యువతీ యువకులు రంగులు చల్లుకుంటూ ఆనంద ఉత్సవాలు పంచుకున్నారు. పలు వీధులకు చెందిన గణనాథులు ప్రధాన వీధిలోనికి చేరడంతో ప్రధాన వీధి శోభాయమానంగా మారింది. దారి పొడవునా యువతీ యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. బాణసంచా కాల్పులు మేళతారాలతో ప్రధాన వీధి మార్మరోగింది .పోలీసుల బందోబస్తు మధ్య గణనాథులు ఊరు వెలుపల గల చెరువు వద్దకు చేరగా అక్కడ గణనాథులను నీళ్లలో నిమజ్జనం చేశారు . అయితే పడిదప్ప చెరువులో తగినంత నీరు లేకపోవడంతో విశాలమైన గుంతలో నిల్వ ఉన్న కొద్దిపాటి నీటిలో గణనాథులను నిమజ్జనం చేయవలసి వచ్చిందని భక్తులు తెలిపారు. గత మూడు రోజులుగా సాగిన వినాయక ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. కాగా ప్రధాన విఘ్నేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వరసిద్ధి వినాయక స్వామి లడ్డు వేలంపాట నిర్వహించగా, కొమరోలు కు చెందిన బద్రీ నాగార్జున అనే యువకుడు 26 వేల రూపాయలు పాట పాడి దక్కించుకున్నాడు. దీంతో పలువురు ఆ యువకుల్ని అభినందించారు.

## జగన్రెడ్డి వరద పై నీ బురద రాజకీయం మానుకో

### ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి.సెప్టెంబరు 09**

వరద బాధితులకు ప్రభుత్వం తరపున ఆహార పొట్లం గానీ, నీళ్ల సీసా గానీ అందించకుండా బెంగళూరు ప్యాలెస్లో కూర్చుని వరద పై జగన్ బురద రాజకీయం చేస్తున్నారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మండిపడ్డారు. ఇదే కొనసాగిస్తే ఆయన మెదడులో పేరుకుపోయిన బురద తొలగించడానికి ఒక ఫైర్ ఇంజిన్ న్ను బెంగళూరు లోని ప్యాలెస్ కు పంపించాలని ముఖ్యమంత్రిని కోరాల్సి వస్తుందన్నారు. విజయవాడ వరద సహాయ చర్యలకు సంబంధించి ప్రభుత్వం ఉందా అంటూ జగన్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన వ్యాఖ్యలపై సోమవారం ఆయన పాత్రికేయులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో తీవ్ర విమర్శలు చేశారు. ఓటమి నైరాశ్యంలో మరింత ఉన్మాదం పట్టి ప్రకృతి వైపరీత్యాలను మించిన విపత్తుగా జగన్ రాష్ట్రానికి పరిణమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ ప్రతిక్షణం ప్రజల్ని వరదకష్టం నుంచి ఎలా బయటపడేయాలని ఆలోచిస్తుంటే జగన్ రాష్ట్రంలో ఎలా చిచ్చురేపాలని కుట్రలు చేస్తున్నారన్నారు. కనీసం తన పార్టీ నాయకులు వరద బాధితులకు సహయ చేసినట్లు కనపడ లేదని అన్నారు. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన జగన్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్యాలెస్ వదిలి సహాయచర్యల్లో పాల్గొని ఉండేవారన్నారు. వరదలతో ప్రజలు అల్లాడిపోతుంటే తాడేపల్లి ప్యాలెస్ నుంచి బెంగుళూరు ప్యాలెస్ కు ఎందుకు వెళ్లారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని బొజ్జల డిమాండ్ చేశారు.

## తాతిరెడ్డి పల్లెలో 43, 100 రూపాయలు పలికిన గణనాధుని లడ్డు

### లడ్డు వేలం పాటలో ఎంపీటీసీ తిరుపతి రాజు, రాజ్యలక్ష్మి దంపతులు దక్కించుకున్న స్వామి వారి లడ్డు

### పలువురు అభినందనలు -పలు మండపాలలో సాగున లడ్డు వేలం పాటలు



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

వినాయక చవితి పర్వదినాన్ని గణనాథుల నిమజ్జోత్సవ కార్యక్రమాలను పురస్కరించుకొని కొమరోలు తో పాటు పలు గ్రామాలలో నిర్వహించిన వరసిద్ధి వినాయక స్వామి లడ్డు వేలం పాటలో పాల్గొని పలువురు భక్తులు లడ్డును కైవసం చేసుకున్నారు. కొమరోలు మండలం తాతిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపంలో సోమవారం నిర్వహించిన వేలంపాటలో ఆ గ్రామానికి చెందిన కొమరోలు ఎంపీటీసీ సభ్యులు నాగ దాసరి తిరుపతి రాజు, రాజ్యలక్ష్మి దంపతులు వేలంపాటలో పాల్గొని 43,100 రూపాయల పాట పాడి స్వామి వారి లడ్డూ కైవశం చేసుకున్నారు. దీనితో ఆ గ్రామస్తులు ఎంపిటిసి దంపతులను అభినందించారు .గత ఏడాది కూడా ఎంపీటీసీ దంపతులే వేలంపాటలో పాల్గొని స్వామివారి లడ్డును సొంతం చేసుకున్నారు. కాగా కొమరోలు లోని పలు వీధులలో ఏర్పాటుచేసిన మండపాలలో నిర్వహించిన వేలం పాటలలో పాల్గొన్న భక్తులు వరసిద్ధి వినాయక స్వామి లడ్డును కైవసం చేసుకున్నారు. కొమరోలు లోని శివాజీ నగర్ లో నిర్వహించిన వేలం పాటలో స్వామివారి లడ్డును 9,500 లకు ఒక భక్తుడు దక్కించుకున్నాడు. కొమరోలు లోని చెక్ పోస్ట్ చేసిన వేలంపాటలో మెడికల్ స్టోర్ నిర్వాహకుడు సముద్రాల వెంకటేశ్వర్లు 26 వేల రూపాయలకు సొంతం చేసుకున్నాడు. తిమ్మారెడ్డి పల్లెలో నిర్వహించిన వేలంపాటలో ఒక భక్తుడు 10,500లకు, గోపాని పల్లెలో నిర్వహించిన వేలంపాటలో బీసీ వెల్ఫేర్ హాస్టల్ ఉద్యోగిని వర్ర ఈశ్వరమ్మ 18 వేల రూపాయలకు లడ్డును సొంతం చేసుకుంది. మూలపల్లి గ్రామంలో నిర్వహించిన వేలంపాటలో ధనిరెడ్డి కొండారెడ్డి అనే భక్తుడు 66,000 పాట పాడి వరసిద్ధి వినాయక స్వామి లడ్డు సొంతం చేసుకున్నాడు. కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించిన గణనాధులను నిమజ్జోత్సవ కార్యక్రమాలు సోమవారం శాంతియుతంగా ఆనందోత్సవాలతో ఘనంగా ముగిశాయి.

## ఎస్ఐ ఈశ్వరయ్యను సత్కరించిన టీడీపీ నేతల



**పెన్‌పవర్ – తొట్టంబేడు.సెప్టెంబరు 09**

తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్యను సోమవారం పలువురు టీడీపీ నేతలు ఘనంగా సత్కరించారు. మాజీ ఎంపీటీసీ చంద్రారెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు సురేంద్ర యాదవ్, భాస్కర్ నాయుడు ఎస్ఐను సత్కరించిన వారిలో ఉన్నారు. ఈశ్వరయ్యకు గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉందనీ, ఆయన మంచితనంతో ప్రజలకు దగ్గరయ్యారని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. తొట్టంబేడు ఎస్ఐగా ఆయన్ను రాష్ట్ర పోలీస్ శాఖ నియమించడం శుభపరిణామని హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ గురజి..






**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి.సెప్టెంబరు 09**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ గురూజీ దేవస్థానానికి విచ్చేశారు. వీరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి, భాజాపా మీడియా కార్యదర్శి కోలా అనంద్ స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించి శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద స్వామి అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదాలను చిత్రపటాన్ని అందజేశారు. వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు జి.వి అమరనాథ్, దేవస్థానం డిప్యూటీఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ మరియు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తీశ్వర స్వామి అన్నదానం పథకానికి విరాళం.





**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి.సెప్టెంబరు 09**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు నిత్యం అన్నదాన పథకానికి శ్రీకాళహస్తి పట్టణ వాస్తవ్యులు రాజేష్ కొఠారి అనే భక్తుడు 1,26,000 నగదు మరియు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి వెండి చెంబు, శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామివారికి గంధపు గిన్నెను దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి విరాళంగా అందజేశారు. అనంతరం వారికి దేవస్తానం తరపున తీర్ధప్రసాదాలు అందించారు.

# ఘనంగా వినాయక నిమజ్జనాలు...

### కోలాహలంతో సందడి నెలకొన్న పలు గ్రామాలు







**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 9**

కొనకనమిట్ల మండలంలో వినాయక చవితి పండగ పురస్కరించుకొని గ్రామ గ్రామాన వీది వీదినా వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.పలు గ్రామాలలో వివిధ రూపాలలో వినాయకుడి విగ్రహాలు మండపాల్లో కొలువుదీరాయి.వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించి మూడు రోజుల పాటు భక్తుల నుండి పూజలు అందుకొని తదుపరి నిమజ్జనానికి తరలి వెళ్ళాయి.గ్రామాలలోని పిల్లలు,పెద్దలు,మహిళలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి అధిక సంఖ్యలో వినాయకుని మండపం దగ్గరికి చేరుకొని విద్యుత్ దీపాలంకరణతో మండపాలను ఏర్పాటు చేసి వినాయకున్ని ప్రత్యేకంగా అలంకరించి మూడు రోజుల పాటు పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మూడు రోజులు పూజలు అనంతరం వినాయకుని విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఎక్కించి నిమజ్జనం చేసేందుకు ఆయా గ్రామాలకు చెందిన యువత,మహిళలు తలలకు కాషాయ రిబ్బన్లు ధరించి జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ,గణపతి బప్పా మోరియా అంటూ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తూ రంగులు చల్లుకుంటూ,డప్పులకు డ్యాన్సులు చేస్తూ కేరింతలాడుతూ ఉత్సాహంగా ఊరేగింపు నిర్వహించారు.అనంతరం వినాయకుని విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

## సాయి నగర్‌లో గణేష్ ఉత్సవాలు



**కనిగిరి ఆర్సీఇంచార్జి, పెన్ పవర్ సెప్టెంబర్ 9**

సాయి నగర్ గణేష్ ని ఉత్సవాల సందర్భంగా సాయి నగర్ గణేష్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కనిగిరి తాలూకా అధ్యక్షులు పిల్లి రమణారెడ్డి, ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్ , బిజెపి నాయకులు ఓలేటి రాధాకృష్ణమూర్తి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరికి ముందుగా సాయి నగర్ విగ్రహ కమిటీ ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితులు సంగుభోట్ల ఇందు కుమార్ శర్మ , సురభి సాయి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ బహుమతులను ప్రధానం చేశారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ని ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. ఈ ఉత్సవాల ద్వారా ప్రజల్లో ఐక్యత పెంపొందుతుందన్నారు, వివిధ పోటీలలో గెలుపొందిన మహిళలు యువకులకు బ్రాహ్మణ సంఘం నాయకులు ఇయర్ బర్డ్స్ బహుమతిని అందజేశారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సాయి నగర్ విగ్రహ కమిటీ నాయకులు సింగంపల్లి రాంప్రసాద్ , సురేష్ చంద్ర, తిరుపతయ్య, నాగ ప్రసాద్, కృష్ణమూర్తి, నామ వెంకటేశ్వర్లు, వర్మ, తదితరులు పాల్గొన్నారు.


## వైభవంగా బిట్స్ కళాశాల వినాయక నిమజ్జన కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 9**

మండలంలోని కంబాలపాడు గ్రామంలో గల బెల్లంకొండ కళాశాల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి సోమవారం నాడు వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహించారు గత నాలుగు రోజుల నుండి బెల్లంకొండ కళాశాల ప్రాంగణంలో వినాయక మండపం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు జరిపారు వినాయక నిమజ్జన కార్యక్రమంలో వీరి శెట్టి కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గల్లీ ఖా గణేష్ వినాయక





**పెద్దదోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 9**

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని రెండో రోజున గణేష్ నగర్ లో అర్చకులు కొండవీటి లక్ష్మీ నరసింహ సాయి ఆధ్వర్యంలో ఉభయ ద చీదెళ్ల వెంకటసుబ్బయ్య దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం కోలాటాలు మహిళలతో నిర్వహించడం జరిగినది భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. చెన్నారెడ్డి.కె.వి నాయుడు వరఫ్ చిన్న పండు యక్కంటి శ్రీకాంత్ రెడ్డి.నవీన్ రవిశంకర్ ఫన్నీ మాధవ్ లక్ష్మణ్ మరియు సాఫ్ట్వేర్ ఉద్యోగులు రాయల్ గణేష్ యూత్ సభ్యులు మహిళలు బత్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిపిఓ నారాయణరెడ్డి పై విచారణ చేపట్టండి

### గత ప్రభుత్వం హయాంలో తీవ్ర అవినీతి, అక్రమాలు చేశారని ఆరోపణలు

### లోతైన దర్యాప్తు చేపట్టాలని ప్రకాశం, బాపట్ల కలెక్టర్లకు వినతి

70

చీరాల/బాపట్ల, సెప్టెంబర్ 09, పెన్ పవర్ : కంచే చేను మేసిన చందాన, ప్రభుత్వాస్తులు కాపా డి, ప్రజలకు సేవలు అందించా ల్సిన అధికారి, అక్రమ సంపాద నయే ధ్యేయంగా, తన అధికా రాన్ని అడ్డం పెట్టుకొని, అక్రమా ర్జన ధ్యేయంగా, గత ప్రభుత్వ వైసిపి నేతల మద్దతుతో, తన పలుకు బడితో, ప్రభుత్వాదా యానికి భారీగా గండి కొట్టి, అందిన కాడికి దోచుకుంటూ, అక్రమాస్తు లు కూడగట్టుకున్న, డిపిఓ నారాయణ రెడ్డి పై, వి చారణ చేపట్టాలని, ప్రకాశం, బాపట్ల జిల్లా కలెక్టర్లకు, దేవ తోటి నాగరాజు, రమేష్, రాజే ష్ లు ఫి ర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం ఆయా జిల్లా కలెక్టర్లను కలిసి, వినతి పత్రం అందజేశారు. ప్రకాశం జిల్లా పంచాయతీ అధికారి జీవి నారాయణ రెడ్డి, అక్రమ సంపాదనే ధ్యేయంగా, ఉద్యోగ జీవితాన్ని గడుపుతూ, ప్రభు త్వ నిబంధనలకు తూట్లు పొ డుస్తున్నాడని, గ్రామాల అభి వృద్ధిలో కీలక భూమిక పోషిం చాల్సిన అధికారి, తన జేబు లు నింపుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. చిన్నగంజాం మండలం కడవ కుదురు, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన అధికారి, నేడు కోట్లాది రూపాయల అక్రమ సం పాదనతో తులతూగుతున్నా డని, తన కింద పని చేసే పం చాయతీ కార్యదర్శుల చిట్టాల ను చేతిలో పట్టుకొని, వారిని అదిరించి, బెదిరించి, అక్రమార్జ నే ధ్యేయంగా, అక్రమాలకు ఒ డిగడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. చివరకు అక్రమా ర్కులతో చేతులు కలిపి, ప్రభు త్వ ఖజానాను లూటీ చేస్తు న్నాడని, మండల స్థాయి అధి కారి అయిన నారాయణరెడ్డి, గత వైసిపి ప్రభుత్వ హయాం లో, నాయకుల అండదండల తో,జిల్లా పంచాయతీ అధికారి (ఎఫ్ఎసి)గా సుదీర్ఘకాలం బా ధ్యతలు నిర్వర్తించారని వివ రించారు. అధికార పార్టీ నేతల అండ ఉందనే భరోసాతో, జిల్లా కలెక్టర్లను సైతం లెక్కచేయకుం డా, ప్రకాశం, బాపట్ల రెండు జి ల్లాల పరిధిలో, ఆయా గ్రామా లలో అధికారుల బదిలీల పేరు తో, పెద్ద మొత్తంలో ముడుపు లు తీసుకుని, వారికి ఇష్టం వ చ్చిన ప్రాంతానికి బదిలీ చేశా రనే ఆరోపణలు ఉన్నాయన్నా రు.కొన్ని ఆధారాలను, సాక్ష్యా లను కూడా, ఫిర్యాదుతో పా టు అందజేశారు.

-వ చిన్నగంజాం మండల పరిధి లో, 400 రోడ్లు నిర్మించకుండా, నిర్మించినట్లు కోట్లలో బిల్లులు డ్రా చేసి, వర్షాలకు కొట్టుకుపో యినట్లు, రికార్డులో రాసినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. తన బంధువైన కడవకుదురు పంచాయతీసర్పంచ్ గొల్ల మూ రీ శివకుమారిని, అడ్డం పెట్టుకొ ని, అక్రమాలకు పాల్పడుతు న్నాడని ఫిర్యాదులో ఆరోపిం చారు. అలాగే కొన్ని పంచాయ తీలలో, అభివృద్ధి పనుల పేరు తో, చేయని పనులకు, పంచా యతీ కార్యదర్శులతో కుమ్మ క్కై, కార్యదర్శుల



సతీమణుల పేరుతో, లక్షలాది రూపాయల ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టా డన్నారు. చట్టాలలో లోసుగు లను అడ్డం పెట్టుకొని, అనేక రూపాలలో బిల్లులు చేసి, తన సొంత ఖజానాకు మళ్లించి, అనేక అక్రమాలకు తెర లేపా రన్నారు. సామాన్య మధ్యతర గతి కుటుంబానికి చెందిన ఈ అధికారి, అందిన కాడికి దోచు కుంటూ, ప్రస్తుతం ఓ సంపన్ను డిగా వెలుగొందుతున్నాడన్నా రు. ఇతని ఆస్తులు, అంతస్తు లు, ఎక్కడెక్కడ ఉన్నాయో, తనకే తెలియదు అంటే అతిశ యోక్తి లేదన్నారు. ప్రధానంగా తన సొంత గ్రామమైన చిన గం జాం మండలం, కడవకుదురు గ్రామ అభివృద్ధి పేరుతో, ఇత ను చేయని అవినీతి లేదని ఆరోపించారు. ఏడాది ఫిబ్రవరి 15న జరిగిన, గ్రామపంచాయ తీ వార్షిక తనిఖీల్లో, కడవకు దురు గ్రామానికి చెందిన, అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చా యని, ఈ విషయంలో సదరు అధికారులు, పంచాయతీ కా ర్యదర్శులకు సైతం, నోటీసులు జారీ చేశారన్నారు. గ్రామానికి చెందిన ఏ ఒక్క రికార్డు లేక పో వడం, నిధుల దుర్వినియోగాని కి పాల్పడినట్లు, అధికారులు గుర్తించారని,అయితే ఈ తతం గం కేవలం జిల్లా అధికారి, కను సన్నల్లో జరిగిందని తేటతెల్ల మైందన్నారు. పంచాయతీలో ఇంటి పన్ను డిమాండ్, మిని ట్స్, బడ్జెట్ అంచనాలు, వోచ ర్లు, కొనుగోలు సామాగ్రికి బి ల్లులు, ఇలా ఏ ఒక్కటి కూడా లేవని తనిఖీల్లో వెల్లడయింద న్నారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా?, అన్నట్లు చినగంజాం మండలంలో, కొందరు పంచాయతీ అధికా రులు, విధులకు హాజరు కా కుండానే, డబ్బులు డ్రా చేసిన సంఘటనలో, ప్రధాన సూత్ర ధారిగా డిపిఓ నారాయణ రెడ్డి అధికారి ఉండడం గమనార్హం అని వివరించారు. గతంలో ఉ మ్మడి జిల్లాకు డిపిఓ(ఎఫ్ఎసి) గా, పనిచేసిన ఈ అధికారి, జిల్లాల విభజన నేపథ్యంలో, రెండు జిల్లాల అధికారుల స మన్వయంతో, బదిలీలు చేప ట్టాల్సి ఉందని, కానీ ఒంగోలు లో విధులు నిర్వహిస్తున్న ఈ అధికారి, బాపట్ల జిల్లా అధికా రులకు ఎలాంటి సమాచారం లేకుండా, పర్చూరు, అద్దంకి, చీరాల నియోజకవర్గాలలో, ఎ లాంటి నిబంధనలు పాటించ కుండా, ఇష్టానుసారంగా నిర్ణ యాలు తీసుకున్నారన్నారు. ప్రధానంగా ఇంకొల్లు, మార్టూ రు పంచాయతీ కార్యదర్శుల ను, అందిన కాడికి దోచుకుని వదిలేశారన్నారు. కనీస సమా చారం లేకుండా, ప్రకాశం జిల్లా లో పనిచేస్తున్న ఈఓపిఆర్డిని మార్చారన్నారు.

బాపట్లజిల్లా కలెక్టర్కు సమా చారం లేకుండానే,బాపట్ల జిల్లా లో 20 మంది పంచాయతీ కా ర్యదర్శులను బదిలీ చేశారని, అలాగే వేటపాలెం పంచాయతీ కి స్పెషల్ ఆఫీసర్ గా, కొరిశ పాడు పంచాయతీ సెక్రెటరీని నియమించారన్నారు.అప్పట్లో బాపట్ల డిపిఓ, కలెక్టర్ కు ఫి ర్యాదు చేయడంతో, ఈ విష యం వెలుగులోకి వచ్చిందని పేర్కొన్నారు. రాజుబంగారుపాలెం గ్రామం లో, డిపిఓ జీవి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు, చేయని పను లకు, పంచాయతీ కార్యదర్శి సతీమణి పేరుతో, నిధులు డ్రా చేసినట్లు తెలుస్తుందనిఆరోపిం చారు. దీనిలో అక్షరాల రు.1.43 లక్షలు ఉన్నాయని, అలాగే మరొక బిల్లు రు.1.94 లక్షలు డ్రా చేసారని, కొన్ని వివరాలను, సంబంధిత ఆధారాలను జత పరిచారు. ఇది ఆ డిపిఓ ఖాతాకి మళ్ళిం చారన్నారు. సెలవులో ఉండి కడవ కుదు రు గ్రామ పంచాయతీలో అక్ర మాలకు తెరలేపుతున్నాడని, పనిచేయని చెత్త ఆటోలకు డీజిల్ బిల్లులు పెడుతూ, ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్నాడని, ప్రస్తుతం గ్రామంలో నివాసం ఉంటూ, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా, చర్యలకు పూనుకుంటున్నాడని ఆరోపిం చారు.గతంలో ఈ నారాయణరెడ్డి డిపిఓ వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన సచివాలయ ఉద్యోగుల నియా మకంలో, తనకు ముడుపులు సమర్పించిన, నాన్ క్వాలిఫైడ్ అభ్యర్థులను,నాలుగు దఫాలు గా కౌన్సె లింగ్ కి పిలచి, ఉద్యో గం ఇచ్చారని, వీరిలో సున్నా మార్కులు సాదిం చిన వారు కూడా వున్నారన్నారు.లోతుగా దర్యాప్తు చేపడితే, అనేక అవి నీతి, అక్రమాలు వెలుగు వస్తా యని, తక్షణమే డిపిఓ నారా యణరెడ్డి పై విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికి తీయాలని విజ్ఞప్తి చేశారు.

## విజయవాడ వరద బాధితులకు చేయూత

### లక్ష ముప్పై వేల ఆరు వందల రూపాయల చెక్కును ఎమ్మెల్యేకు అందచేసిన జీవనజ్యోతి కళాశాల యాజమాన్యం విద్యార్థులు

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

విజయవాడ వరద బాధితులకు గిద్దలూరు పట్టణంలో దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు, పలువురు ప్రముఖులు తమ సహాయాన్ని అందచేస్తుండగా, విజయవాడ వరద బాధితులకు అండగా మేము సైతం అంటూ పట్టణానికి చెందిన జీవనజ్యోతి విద్యాసంస్థల కరస్పాండెంట్ కంకర శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది ' డిగ్రీ, ఇంటర్మీడియట్, ఒకేషనల్ కళాశాలల విద్యార్థులు ముందుకు వచ్చింది వరద బాధితులకు రూ. 1,30,600-00 లను సేకరించి, ఆ నగదును చెక్కు రూపంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కళాశాల యాజమాన్యాన్ని ' విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ రెడ్డి, నిరంజన్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.



## వినాయక ఉత్సవాలలో అన్నదానం



**పెన్ పవర్ - ఏర్పేడు.సెప్టెంబరు 09**

ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామ గిరిజన కాలనీ నందు వినాయక ఉత్సవాలలో భాగంగా సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మా గ్రామ గిరిజన కాలనీ నందు మా శక్తికొలది వినాయక విగ్రహం ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నానని మా గ్రామ ప్రజలందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకస్వామిని ప్రార్థించామని తెలియపరిచారు.

# రోడ్డు ధ్వంసం చేశారని సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 9**

మండలంలోని ఓగూరు ఎస్సీ కాలనీలో జెసిబి తో రోడ్డు ధ్వంసం చేశారని కందుకూరు సబ్ కలెక్టర్ ప్రియమణి శ్రీ పూజకు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. విచారణ చేయించి తప్పకుండా న్యాయం చేస్తానని వారికి సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓగూరు గ్రామానికి చెందిన ఆది ఆంధ్ర కాలనీ అని,మా కాలనీ పక్కనే మా ఊరి చెరువు కి వర్షపు నీరు ప్రవహించుట కాలువ ఉన్నది అని తెలిపారు. ఈ కాలువ ను దాటి మేము రాకపోకలను సాగించేవాళ్ళము. వర్షం పడినప్పుడు కాలువ పారేటప్పుడు మేము చాల ఇబ్బంది ఎదుర్కొన్నామని తెలిపారు. ఆ ఇబ్బందులను గమనించి గత 15 సం: క్రితం ప్రభుత్వం ఒక చిన్న కల్వర్టు ను నిర్మించి ఉన్నారు. మా కాలనీ కి చెందిన ప్రజలందరూ ఈ కల్వర్టు నుండి రాకపోకలు సాగించుచున్నాము. కాలనీ వాసుల రాకపోకలకి ఈ ఒక్క కల్వర్టు మాత్రమే ఉన్నది. దీని మూలంగా కాలనీ లో ఏదైనా శుభకార్యములు జరిగినప్పుడు ఈ కల్వర్టు మిద ఉన్న రోడ్ బ్లాకు అయి రాకపోకలకి తీవ్ర ఇబ్బంది ఎదుర్కొనేవారమన్నారు. మొదట నిర్మించిన కల్వర్టు లాగే మా కాలనీ లో 2 కల్వర్టులు నిర్మించుట అవసరం ఉన్నది సదరు ఈ విషయము మేము పంచాయతి సెక్రెటరీ కి వ్రాత పూర్వకంగా అర్జి ఇచ్చాము. సెక్రటరీ ఎంపీడీవో కి రిపోర్ట్ వ్రాయగా ఎంపీడీవో స్పందించి ఇరిగేషన్ ఏఈ కి పరిశీలించమని లెటర్ పెట్టారు .ఇరిగేషన్ ఏఈ వారి సిబ్బంది తో వచ్చి 1 మీటర్ డెప్త్ కలిగిన పైప్ వేసుకోమని పర్మిషన్ ఇచ్చారు . ఆగష్టు నెల 2023 సం లో మా కాలనీ వాసులము సొంత ఖర్చులతో 1.2 డెప్త్ కలిగిన ఒక లైన్ 0.7 డెప్త్ కలిగిన రెండో లైన్ ను ఒక కల్వర్టును నిర్మించుకున్నాము అని అన్నారు. అప్పటినుండి మా కాలనీవాసులు అందరూ పాత, కొత్త కల్వర్టు నుండి రాకపోకలను సాగించుచున్నాము అని తెలిపారు.అయితే సోమవారం మా గ్రామానికి చెందిన అల్లం రాధయ్య అను వ్యక్తి జెసిబి ను తీసుకొని వచ్చి మేము కొత్త గా నిర్మించుకున్న కల్వర్టు ను ధ్వంసం చేశారని అన్నారు.



గ్రామానికి సంబంధించిన దారిని నష్టపరిచారు. సదరు విషమై మేము అల్లం రాధయ్య అనే వ్యక్తి ను ప్రశ్నించగా 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నేను చెప్పిన పార్టీ కి మీరు ఓట్లు వెయ్యలేదు అని మా పట్ల దురుసుగా ప్రవర్తించి మీకు దిక్కు ఉన్నవాళ్ళకి చెప్పుకోమని బెదిరించారని తెలిపారు. మేము ఎస్సీ(మాదిగ) కులస్థులం అయినందువల్ల అగ్రవర్ణాలకు చెందిన రాధయ్య ను ఎదిరించ లేక పోలీస్ వారికీ ఫోన్ ద్వారా సమాచారం అందించామని తెలిపారు. వెంటనే కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ చెందిన ఇద్దరు కానిస్టేబులు వచ్చారని, వారు రాధయ్య తో మాట్లాడి వెను తిరిగి వెళ్లి పోయారని తెలిపారు. మాతో మాట్లాడలేదు అని అన్నారు . కావున మీరు మా యందు దయ ఉంచి సదరు విషయం పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ను కోరారు.తొలగించిన కల్వర్టు ను పునర్నిర్మించుటకు తగు చర్యలు తీసుకోవాలని, అల్లం రాధయ్య బారీ నుండి మమ్ములను రక్షించవలసినదిగా కోరారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ప్రకాశం బ్యారేజీపై కుట్రలు చేసినవారిని ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదు

### విజయవాడలో మంత్రి అచ్చెన్నాయుడితో కలిసి సహాయ చర్యలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 09:**

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 13.08 లక్షల ఎకరాలకు సాగునీరు, ఎంతోమందికి తాగు నీటిని అందించే వరప్రదాయిని లాంటి ప్రకాశం బ్యారేజీపై కుట్రలు చేసిన వాళ్లు ఎవరైనా, ఎంత టి స్థాయిలో వదిలిపెట్టకూడదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరి పేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఒకవైపు వరద గుప్పిట చిక్కుకున్న విజయవాడ నగరాన్ని ఎలా కాపాడాలా అని ప్రభుత్వం ఆలోచిస్తుంటే, గేట్లు కూల్చాలని ప్రయత్నించిన వారి మనస్తత్వాల గురించి ఆలోచిస్తేనే ఆందోళనగా అనిపిస్తోందన్నారు. ప్రమాదం తప్పింది కాబట్టి సరిపోయింది గానీ, లేదంటే ఆ ప్రమాదాన్ని కూడా రాజకీయం చేసి ప్రభుత్వాన్ని దోషిగా నిలబె ట్టాలన్నదే వారి ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ముంపు ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి సోమవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పర్యటించారు. బాధితుల దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 45వ డివిజన్ పరిధిలోని సితార కూడలి, కబేళా సెంటర్, జక్కంపూడి వైఎస్సార్ కాలనీలో ప్రస్తుత పరిస్థితులు పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు పూర్తిస్థాయిలో ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బాధిత కుటుంబానికి నిత్యావసర సరకులు అందేలా చూడాలన్నారు. బాధితులకు పంపిణీ చేస్తున్న నిత్యావసర సరకుల నాణ్యత పరిశీలించారు. రామరాజ్యం నగర్, చనుమోలు వెంకట్రావు వంతెన వద్ద పూడికతీత పనులను పరిశీలించారు. వరద నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టిన బోట్లలో మూడు ఒకరివే కావడం, వారంతా వైకాపా పెద్దల అనుచరులు, సన్నిహితులు కావడం కాకతాళీయం అనుకోలేమన్నారు. ప్రమాద తీవ్రతను గమనించిన క్రిమిన ల్ కేసులు పెట్టడం మంచిదైందని, పూర్తి నిజానిజాలు నిగ్గు తేల్చాలన్నారు. విపత్తు సమయంలో అసలు ఇలాంటి ఆలోచనలు వారికి ఎలా వచ్చాయో అర్థం కావడం లేదని, ఇకపై ఇలాంటి శక్తుల పై అన్ని విభాగాల అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఏదో ఒకటి చేసి సమాజంలో అలజడి, అశాంతి, భయాందోళనలు రేకెత్తించి రాజకీయ లబ్ది పొందాలని చూసే వారి పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

### అన్నదాతను నిండా ముంచిన...


# ఐదేళ్ల అలసత్వం...

**డ్రెయిన్ల నిర్వహణను పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం**

**నాటి వైసీపీ తప్పులే నేడు రైతులపాలిట శాపం**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 09**



ఐదేళ్ల వైసీపీ పాలనలో మురుగునీటి కాలువల నిర్వహణను గాలికి వదలివేయడంతోనే ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కష్టాలకు కారణమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పంట నీటి మునిగిందని, గతేడాది చివరిలో మిగ్‌జాం తుపాను దెబ్బకు పొలాలన్నీ నీట మునిగాయని. అప్పట్లో వర్షాలు తగ్గిన మూడు రోజు తర్వాత కూడా ముంపునీరు బయటకు పోలేదని గుర్తు చేశారు. వ్యవసాయంలో సాగునీటి కాలువలు ఎంత ముఖ్యమో.. మురుగునీటి పారుదల వ్యవస్థ కూడా అంతే కీలకమని,ఇంతటి ముఖ్యమైన మురుగునీటి కాలువల నిర్వహణను గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దీని ఫలితంగానే అన్నదాతలకు అపార నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.

**నాటి వైసీపీ తప్పులే నేడురైతులపాలిట శాపం..**

డ్రెయిన్ల నిర్వహణ, మరమ్మతుల కోసం గత వైసీపీ ప్రభుత్వానికి ఎన్నోసార్లు ప్రతిపాదనలు పంపినా, అత్యవసరంగా చేయాల్సిన పనులకు నిధులివ్వాలని వేడుకున్నా అయినా స్పందించలేదని, నాటి అలసత్యమే నేటి రైతులను నిండా ముంచిందని పేర్కొన్నారు. మైనర్ డ్రెయిన్లు ఆక్రమణల్లో ఉండడం, చెత్తంతా అందులో వేయడం, ప్రధాన డ్రెయిన్లలో కనీసం పిచ్చి మొక్కలనూ తొలగించకపోవడంతో అవి రూపురేఖలు కోల్పోయాయని చెప్పారు. ఈ నేపథ్యంలో వరదకు ప్రవాహం ముందుకెళ్లే వీల్లేక గ్రామాలు, పొలాలను ముంచెత్తాయని, . ఎక్కడికక్కడ కట్టలు తెగిపోయి, డ్రెయిన్లకు పెద్ద సంఖ్యలో గండ్లు పడ్డాయని వివరించారు. తక్షణ మరమ్మతులు చేయడానికి వీల్లేని పరిస్థితులుండడంతో ఆరు రోజులుగా పంటలన్నీ నీటిలోనే నానుతున్నాయన్నారు. నాటి వైసీపీ పాపం.. నేటి రైతుల పాలిట శాపంగా మారి లక్షలాది ఎకరాల్లో పంట నీట మునిగిందని వెల్లడించారు. డ్రెయిన్లలో పూడిక పేరుకుపోయి.. పిచ్చిమొక్కలు పెరిగి వరద నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి పొలాలు మునిగిపోయాయని, ఇందువల్లే వరదొచ్చి ఆరు రోజులైనా నేటికీ పొలాలు ముంపులోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని సరిచేయడానికి కూటమి అధికారంలోకొచ్చాకే అంచనాలు వేసిజలవనరులశాఖ అధికారులు ప్రభుత్వానికి పంపారని, ఆమోదం లభించి, పనులు ప్రారంభించేలోపే వరదలొచ్చి పంటలను ముంచేశాయని తెలిపారు.నాడు వైసీపీ పాలకులు చేసిన తప్పులు ప్రజలకు శాపంగా మారాయని పేర్కొన్నారు.

# సిపిఐ శతజయంతి వార్షికోత్సవాలను జయప్రదం చేయండి ...

**పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఎ. మారుతి వరప్రసాద్**

**వేలూరు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన నాయకులు**

**అరుణ పతాకాన్ని ఆవిష్కరించి సిపిఐ శత జయంతి వార్షికోత్సవాల వందరోజుల కౌంట్ డౌన్ కార్యక్రమం ప్రారంభం**

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 09**

భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామంలో సిపిఐ జెండాను పల్నాడు జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ ఏ మారుతి వరప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్మారక స్థూపం వద్ద , అమరజీవి కామ్రేడ్ బొంతా దానియేలు సమాధి వద్ద చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్చార్జి కార్యదర్శి కామ్రేడ్ నాగబైరు రామసుబ్బాయమ్మ పూలమాలను వేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ తాళ్లూరి బాబురావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పార్టీ జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొని మాట్లాడారు. బహిరంగ సభకు ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారులు బొంతా అయమ్మరావు విప్లవ గేయాలు ఆలపించారు.సభలో ఏ. మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ మనదేశంలో 1925 వ సంవత్సరంలో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ నాటి స్వతంత్ర ఉద్యమ పోరాటం నుంచి అనేక ప్రజా రైతాంగ సాయుధ పోరాటాలను , ఉద్యమాలను ముందుండి నడిపించడమే కాకుండా ఈ దేశంలో బలహీన వర్గాల, కార్మిక కర్షక హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని ఆయన అన్నారు. 2024 డిసెంబర్ 26వ తేదీ నాటికి పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. సిపిఐ నిర్వహించిన అనేక ప్రజా పోరాటాలలో ఎంతోమంది అమరవీరులు తమ ప్రాణాలను ప్రజల కోసం అర్పించడం జరిగిందని అన్నారు. 1954వ సంవత్సరం కాలంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో, శ్రీకాకుళ గిరిజన ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఉన్న నేపథ్యంలో వేలూరు గ్రామానికి చెందిన ఆళ్ల వెంకయ్య, గడ్డం మోషే, కట్టా దామోదరం, కాకాని రామచంద్రయ్య మొదలగు ఆరుగురు పార్టీ నాయకులను అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం కాల్చి చంపడం జరిగిందని అన్నారు. ఆరుగురు అమరవీరులను ఈ దేశానికి అందించిన ఘనమైన చరిత్ర వేలూరు గ్రామానికి ఉందని అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గ మొట్టమొదటి శాసనసభ్యులు కామ్రేడ్ కరణం రంగారావు, కరణం నర్సింగరావు, బొర్రా ర వెంకటసుబ్బయ్య, పఠాన్ దరియా ఖాన్, చౌటపల్లి అంకయ్య, జంపని వెంకటేశ్వర్లు , బొంతా దానియేలు గ్రామంలో పార్టీ ఆవిర్భావానికి ఎంతో కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఆనాడు వేలూరు గ్రామానికి చెందిన అనేకమంది పార్టీ నాయకులను పార్టీ సభ్యులను అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వాలు అరెస్టులు చేసి చిత్రహింసలకు గురి చేయడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ గ్రామంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయినప్పటి నుంచి నేటి వరకు అరుణ పతాకాన్ని మొక్కవోని ధైర్యంతో అరెపరెపలాడిస్తున్న రెడ్ విలేజ్ వేలూరు గ్రామమేనని ఆయన



కొనియాడారు. సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ కాసా రాంబాబు మాట్లాడుతూ భవిష్యత్తులో జరగనున్న ప్రజా పోరాటాలు ఉద్యమాలలో యువత విద్యార్థులు కార్మికులు కర్షకులు అగ్ర భాగాన నిలబడి ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రముఖ న్యాయవాది సిపిఐ నాయకులు కామ్రేడ్ రావిపాటి వెంకటేశ్వరరావు (అర్ వి) మాట్లాడుతూ ఎన్ని రాజకీయ పార్టీలు వచ్చిన పేదల పక్షాన పోరాడేది మాత్రం సిపిఐ అని అన్నారు. ఎన్నికలలో గెలుపోటములను బేరీజు వేసుకోకుండా గెలిచినా ఓడిన సామాన్యుల సమస్యల కోసం సమరశీల పోరాటాలు నిర్వహించేది మాత్రం భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని గుర్తు చేశారు. యువత ,విద్యార్థులు ,మహిళలు ,కార్మికులు, భారత కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చి భవిష్యత్తులో నిర్వహించే ప్రజా పోరాటాలకు వెన్నుదన్నుగా నిలవాలని తెలిపారు. సభానంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ పార్టీ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పేలురి రామారావు, ఆరాధ్యుల రామకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, మూసాబోయిన వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య నాయకురాలు సుబ్బాయమ్మ, వేలూరు గ్రామ సిపిఐ కార్యదర్శి కందిమళ్ల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు సురభి రాజు, గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, ఎంపరాల సత్యం,ఏఐవైఎఫ్ పలనాడు జిల్లా ఇన్చార్జి షేక్ సుభాని , సిపిఐ నాయకులు తంగిరాల జీవరత్నం, వంజా పౌలు, ఏలికా శ్రీను, బొంతా రాజారావు, బొంతా శేషయ్య, షేక్ నన్నే, షేక్ ఇబ్రహీం, వాసిమళ్ళ దేవరాజు, వంజా భగత్, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు సురభి గుండమ్మ, బొంతా దేవరాజు , బొంతా కోటేశ్వరరావు , ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు రాంకూరి ఆదాం, బొంతా చైతన్య, చౌటపల్లి శ్రీను, బొంతా రవికుమార్ , వేలూరు గ్రామ ఏఐవైఎఫ్ యూత్ నాయకులు బొంతా మధు, బొంతా నాగరాజు, సురభి అశోక్, ఈపూరి నాని, బొంతా ఇమ్మానుయేలు , బొంతా మోషే, బొంతా సన్నీ, వేలూరు గ్రామ లెనిన్ యూనిట్ సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ బొంతా భగత్ సింగ్, వేలూరు గ్రామ సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో సాధారణ పరిస్థితులు వచ్చే వరకు విశ్రమించేది లేదు

### వరద బాధితులకు అందుతున్న సాయాన్ని చంద్రబాబుకు వివరించిన ప్రత్తిపాటి







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 09 :**

ముంపు బారిన పడిన విజయవాడ నగరంలో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ విభాగాల అధికారులెవరూ విశ్రమించరాదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సహాయచర్యలను యజ్ఞంలా భావించి, ప్రతిబాధితుడికి సాధ్యమైనంత సాయం అందించాలని ఆయన సూచించారన్నారు. విజయవాడ 45వ డివిజన్‌లోని కబేళా సెంటర్‌లో సీఎం చంద్రబాబు పర్యటించారు. పరిస్థితిని పర్యవేక్షించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు వారం రోజులుగా అక్కడే సహాయ చర్యలు పర్యవేక్షిస్తున్న ప్రత్తిపాటి బాధితులకు అందుతున్న సాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా కబేళా సెంటర్‌లో నిత్యావసరాల పంపిణీని సీఎం చంద్రబాబు పరిశీలించారు. వస్తువులన్నీ సరిగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. వరద బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటికి సూచించారు. వరద బాధితులకు అవసరమైన వాటి గురించి ఎప్పటికప్పుడు తనకు సమాచారం ఇస్తూ సత్వరమే పరిష్కరిస్తున్నారని ప్రత్తిపాటిని అభినందించారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామని చంద్రబాబు చెప్పారు. మంత్రులు, అధికారులు కూడా బురదలోనే పనిచేస్తున్నారని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బుడమేరు గట్లను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అనంతరం 45వ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య పనులను ప్రత్తిపాటి పర్యవేక్షించారు. కాల్వల్లో మురుగు, రోడ్లపై చెత్తను తొలగించాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు.

### సర్వ విఘ్నులు తొలగించే

# అది దేవుడు విఘ్నేశ్వరుడు...

**ప్రత్తిపాటి వెంకట కుమారి**





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 09**

పండరి పురం 37వ వార్డులో వినాయక చతుర్థిని పురస్కరించుకొని ఏటా నిర్వహించే వినాయక మండపం నందు సోమవారం మూడవరోజు సందర్భంగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారి ముఖ్య అతిథిగా హాజరై పండరి పురం రాయల్ బిల్డింగ్ గణపతి యూత్ ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన సర్వ విఘ్నులు తొలగించి విఘ్నేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం రెండు వేల మందికి మహా అన్నదాన కార్యక్రమన్ని ప్రత్తిపాటి వెంకట కుమారి ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి నీ పురస్కరించుకొని అది దేవుడు అయిన విఘ్నేశ్వరుడి విగ్రహం ఏర్పాటు చేసి మూడవరోజు గణపతి విగ్రహం వద్దనే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమని అన్నారు. 25 సంవత్సరాలుగా వినాయక చతుర్థినీ పురస్కరించుకొని నిర్విఘ్నంగా మండపం ఏర్పాటు చేసుకొని, ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించి సర్వ విఘ్నులు తొలగించే అది దేవుడు ఆశీస్సులు చల్లని దీవెనలు అందుకోవటం మన అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు, ఎప్పటి లాగే అది దేవుడు ఆశీస్సులు మన అందరి పై ఉండలని విఘ్నేశ్వరుడిని కోరుకుంటున్నట్లు ప్రత్తిపాటి వెంకట కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో37వ వార్డు కౌన్సిలర్ పాముల పాటి శివ కుమారి,కరణం విజియ,సీపీఐ ఏరియా కార్యదర్శి నాగ బైరు సుబ్బాయమ్మ, కోటపాటి రజనీ,కోట పాటి నాగేశ్వరరావు,తుబాటి శ్రీ హరి,తొండేపు వెంకయ్య,పండరి పురం టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి హోం కార్యక్రమంలో పాల్గొన్న రంగినేని చెంచయ్య నాయుడు, కన్నలి ప్రతాప్ రెడ్డి





**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి. సెప్టెంబరు 09**

శ్రీ కాళహస్తి పట్టణంలోని 23 వార్డ్ నందు వినాయక చవితి మూడవ రోజు సందర్భంగా వినాయక ప్రతిమ వద్ద మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్, తెలుగుయువత పట్టణ ప్రధాన కార్యదర్శి వినయ్ ఆధ్వర్యంలో గణపతి హోమం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, కన్నలి ప్రతాప్ రెడ్డి మరియ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఈత కోసం రిజర్వాయర్‌కు వెళ్లొద్దు

## పరిస్థితి అదుపులోనే ఉంది -జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్





**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 09**

మేఘాద్రి గెడ్డ రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలోని ప్రజలు ఆందోళన చెందనవసరం లేదని, పరిస్థితి అదుపులోనే ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పెందుర్తి మండలంలోని మేఘాద్రిగెడ్డ రిజర్వా యర్ స్థితిగతులను విశాఖ పశ్చిమ ఎంఎల్ఏ గణబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. అనంతరం రిజర్వాయర్ పరివాహక ప్రాంతాలు, గోపాలపట్నంలోని పలు ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రిజర్వాయర్ నీటి మట్టం 61 అడుగులు కాగా, ప్రస్తుతం 57.4 అడుగుల మేర నీరు జలాశయంలోకి చేరిందని అన్నారు. ప్రస్తుతం పరివాహక ప్రాంతంలో వర్షాలు లేనందున ఎటువంటి ఇబ్బంది లేదని, పరిస్థితి అదుపులో ఉన్నట్లు చెప్పారు. జలాశయంకు ఉన్న ఆరు గేట్లకు గాను నాలుగు గేట్ల ద్వారా నీటిని దిగువ ప్రాంతాలకు వదిలేందుకు ఇరిగేషన్, రెవిన్యూ, పోలీస్ శాఖలు సిద్ధంగా ఉన్నట్లు వివరించా రు.రాబోయే రోజుల్లో జలాశయం నీటిని పూర్తిగా తాగునీటికి వినియోగించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎడతెరపి లేకుండా కురుస్తు న్న వర్షాల నేపథ్యం లో గోపాలపట్నంలో ఏర్పాటు చేసిన పునరా వాస కేంద్రాన్ని ఎం.ఎల్. ఏ గణబాబుతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటామని, ఎటువంటి ఆందోళన చెందనవ సరం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, అన్నీ సానుకూ లంగా ఉండేవరకు పునరావాస కేంద్రాల్లో ఉండేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈత కోసం రిజర్వాయర్ కు వెళ్లొద్దు భారీవర్షాల కారణంగా మేఘాద్రి గెడ్డ జలాశ యంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని, ఇటువంటి పరిస్థితిల్లో ఈత కోసం రిజర్వాయర్ కు ఎవరూ వెళ్ళొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## విశాఖ కైలాషగిరి కొండ పై బస్సు ప్రమాదం

### తృటిలో తప్పిన పెను ప్రమాదం

### బ్రేక్స్ ఫెల్యూర్ కావడంతో జరిగిన ప్రమాదం

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్








**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 9**

డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. కైలాసగిరి పై నుండి మొదటి మలుపు వద్ద బస్ తిరుగు తుండగా బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో డ్రైవర్ చాకచక్యంగా ప్రమాదం జరగకుండా పక్కన ఉన్న గోడకు ఢీ కొట్టించాడు. ఆ సంఘటనలో డ్రైవర్ అలా వ్యవహరించకపోవడంతో పెను ప్రమాదం జరిగి ఉండేది. ప్రమాదంలో 16 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని కేజీహెచ్ కు తరలించారు.ఘటన స్థలాన్ని పోలీస్ కమిషనర్ పరిశీలించారు. మిగిలిన వివరాలు తెలియాల్సి ఉంది.

## 87 వ వార్డులోవడ్లపూడి శ్రీ వర సిద్ధి వినాయక చవితి మహోత్సవాలు



**గాజువాక పెన్ పవర్ సెప్టెంబర్09**

వరసిద్ధి వినాయక చవితి మహోత్సవాలు జీవీఎంసీ 87 వ వార్డు పరిధి గల వీధిలో రామాలయం వెనకాల వినాయక విగ్రహాన్ని విగ్రహ ప్రతిష్ట జరిగింది నిర్వాహకుల ఆహ్వానం మేరకు విఐపి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి మరియు చింతలపూడి వెంకటరామయ్య , మరియు జనసేన పార్టీ 87వార్డు వీర మహిళా ఇంద్ర ప్రియా దర్శిని ,వార్డు సీనియర్ నాయకులు పాల్గొని గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు మరియు కుంకుమ పూజలు నిర్వహించి మరియు తీర్థప్రసాదాలు స్వీకరించారు మాట్లాడుతూ తెలుగు ప్రజలు అందరూ తొలి పూజ జరుపుకునే గణపతి స్వామి వారి కరుణాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని నవరాత్రులను అందరూ కలిసి ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. ప్రజలందరిపై స్వామివారి కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంత అందరూ ఉండాలని ఆ గణపతిని కోరుకుంటాను అని అన్నారు . ఈ కార్యక్రమంలో విఐపి యూత్ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాడుబడిన స్కూల్ భవనాన్ని దగ్గరుండి పడగొట్టించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 09**

పాడుబడిన స్థితిలో ఉన్న పద్మనాభం మండలంలోని బుడ్డివలస స్కూల్ భవనాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముందు జాగ్రత్తగా దగ్గరుండి కూల్చివేయించారు. ఇక్కడ నడుస్తున్న ఎలిమెంటరీ స్కూల్ భవనం చాలాకాలంగా అవసాన దశలో ఉంది. గత రెండు రోజులుగా కురుస్తున్న కుంభవృష్టి వల్ల మరింత ప్రమాదకరంగా తయారైంది. వర్ష ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గంటా సోమవారం పద్మనాభం, భీమి లి, ఆనందపురం మండలాల్లో పర్యటించారు. కూలిపోయే స్థితిలో ఉన్న పాత స్కూల్ భవనా న్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న తరగతి గదిలో చదువుకుంటున్న విద్యార్థులు దీని వల్ల ప్రమాదం బారిన పడే అవకాశముం దని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటికప్పుడు జేసీబీని రప్పించి దగ్గరుండి పడగొట్టించారు. అనంతరం పాండ్రంగి బ్రిడ్జి, మహారాజు పేట ముంపు ప్రాంతాలను కూడా పరిశీలించారు.



## పర్యాటక కేంద్రంగా గంభీరం రిజర్వాయర్

### నియోజకవర్గంలో నష్టం తెలుసుకోవడానికి పర్యటన

### పరిస్థితి అదుపులోనే ఉందన్న ఎమ్మెల్యే గంటా





**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 09 :**

గంభీరం రిజర్వాయర్ లాంటి ఆహ్లాదకరమైన ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలు పరిశీలిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. కుండపోత వర్షాల నేపథ్యంలో గంభీరం రిజర్వా యర్ నీటి మట్టాన్ని సోమవారం పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చుట్టూ పచ్చని కొండలతో నగరానికి దగ్గర్లో ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో కాటేజీలు నిర్మిస్తే పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తారన్నారు. రిజర్వాయర్ వరకు ఉన్న అప్రోచ్ రోడ్డును జీవీఎంసీ సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. వర్షం కారణంగా జరిగిన నష్టం వివరాలను తెలుసుకోవడానికి నియోజకవర్గంలో పర్యటించానని వివరించారు. పద్మనాభం, ఆనందపురం, భీమిలి మండలాల్లో కాజ్ వే లపైన వర్షపు నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోందని చెప్పారు. ప్రాణ నష్టం జరగకుండా చూడడంతో పాటు సాధ్యమైనం తగా ఆస్తి, పంట నష్టాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అదృష్టవశాత్తు నియోజకవర్గంలో భారీ నష్టాలేవీ నమోదు కాలేదన్నారు. వలలు కొట్టుకుపోయి నష్టం జరిగినట్లు మత్స్యకారులు చెప్పారని, ఆ వివరాలను ప్రభుత్వానికి పంపాలని అధికారులకు సూచించానని వెల్లడించారు.

## 53 మందిని జీ.వీ.ఎం.సీ ఏర్పాటుచేసిన పునరవాస కేంద్రాలకు తరలింపు

### జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి





**విశాఖ సిటి పెన్ పవర్, సెప్టెంబర్ 09**

నగరంలో వర్షాలు పడుతున్న దృష్ట్యా కొండవాలు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని, ప్రస్తుతం 45 మందిని జీవీఎంసీ ఏర్పాటుచేసిన పునరవాస కేంద్రాలకు తరలించామని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఆదివారం నగరం లో ఎడతెరపిలేని వర్షం కారణంగా 8వ జోన్ 91వ వార్డు పరిధిలోని రామకృష్ణ నగర్ సమీపంలో కొండవాలు యొక్క రక్షణ గోడ జారినందున ఆ ప్రాంతంలోని 38 మందిని అప్రమత్తం చేసి జీవీఎంసీ ఏర్పాటుచేసిన గోపాలపట్నం మండల ప్రజా పరిషత్ పాఠశాలకు తరలించగా వారు ఆశ్రయం పొందుతున్నారని, అలాగే జోన్-1 తగరపువలస పబ్లిక్ లైబ్రరీలో ఏడుగురును, జోన్-2 13వ వార్డులో జైభీమ్ నగర్ ప్రాంతం లో నున్న 8 కుటుంబాలు చెందిన 20 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి వసతితో పాటు భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్యం మొదలైన మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. నగరంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున ముందస్తుగా 80 పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని, పునరవాస కేంద్రాలలో నున్న ప్రజలు ఆందోళనకు గురికాకుండా వారికి కౌన్సిలింగు చేస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే కాలువలలో, ఎర్రిగెడ్డ లో వ్యర్థాలను లేకుండా ఎప్పటికప్పుడు యుద్ధ ప్రాతిపదికన తొలగిస్తున్నామని ఆయన తెలిపారు. నగరం లో వర్షాలు ప్రారంభమైన నుండి జివిఎంసి అధికారులు, జోనల్ కమీషనర్లు, కొండవాలు, లోతట్టు ప్రాంతాలను పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం నిరంతరం చేపడుతున్నారన్నారు. వర్షాలు కురిసే అవకాశం వున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలు సంభవించే వరకు వేచి ఉండకుండా ముందస్తుగా పునరవాస కేంద్రాలకు ఆశ్రయం పొందేందుకు కొండవాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు జివిఎంసి అధికారులకు తెలియపరచాలన్నారు. అత్యవసరమైనచో జివిఎంసి టోల్ ఫ్రీ నెంబరు 1800 4250 0009 కు ఫోన్ చేసి ప్రజలు సమాచారాన్ని తెలియచేయాలని అదనపు కమీషనరు తెలిపారు.

## మొక్కుబడిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**అసంతృప్తి వ్యక్తం చేసిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు.**

పరవాడ ( పెన్ పవర్) సెప్టెంబర్ 9: మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించిన సర్వ సభ్యుల సమావేశం బూతు మాత్రంగా సాగింది. ఎంపీపీ పైల వెంకట పద్మా లక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచికల రమేష్ బాబు అధ్యక్షునలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి మెజారిటీ సభ్యులు దుమ్మ కొట్టడంతో మొక్కుబడిగా మమ అనిపించారు. సుమారు నాలుగు కోట్ల 35 లక్షల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అభివృద్ధి పనులకు తీర్మానం చేయవలసిన ఈ సమావేశానికి మెజారిటీ గౌర సభ్యులు హాజరు కాకపోవడం పట్ల పెందుర్తి ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాలు పడుతూ ఉండటం వలనో లేక ఎమ్మెల్యే సమక్ష నిర్వహించారు సమాచారం లేకపోవడమె గాని కారణాలు ఏమైనాప్పటికీ తక్కువ సంఖ్యలో గౌరవ సభ్యుల హాజరు కావడం వలన సర్వసభ్య సమావేశం కల తప్పింది. రోడ్లు భవనాలు, గ్రామీణ నీటపారుదల, వైద్య ఆరోగ్య, విద్యుత్ శాఖలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేయబోయే పనులపై గౌరవ సభ్యుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గంటలోపే సమావేశాన్ని ముగించేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమ సుందర్ రావు, ఎంపీటీసీ సభ్యులపైల శ్రీనివాసరావు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కార వేదిక విశాఖ నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రాత భాగ్చి

**విశాఖ సిటీ ,పెన్ పవర్, సెప్టెంబర్ 09 :**

బాధితుల సమస్యలను తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన విశాఖ నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రాత భాగ్చి, ఐ.పీ.ఎస్ ప్రతీ సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు సోమవారం 59 ఫిర్యాదులు రావడం జరిగినది, సి.పి నిర్వహిం చిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి తమ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన ప్రతీ ఫిర్యాదును స్వయముగా తీసుకొని, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకొన్న సి.పి ప్రజా ఫిర్యాదుల పరిష్కారం ఫిర్యాదుల పరిష్కా రంలో అలసత్వం చేస్తే తగు చర్యలు తీసుకోవ డతాయి అని అధికారులకు స్పష్టమైన ఆదేశా లను జారీ చేసిన నగర పోలీసు కమీషనర్ అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ %ఇ% అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డా.శంఖబ్రాత భాగ్చి, ఐ.పీ.ఎస్. ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో



నిర్వహించినారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ తో పాటుగా జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. కే.ఫక్కీరప్ప, ఐ.పీ.ఎస్.నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమం లో పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 59 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యల ను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికా రులకు అందజేసినారు. పోలీసు ఉన్నతాధికా రులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారు లతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసి నదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుం బ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడ వలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదు లు ఉన్నాయి.